నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
1
శుక్రవారం | అక్టోబర్ 04, 2024 | www.navatelangana.com

డిజిటల్ కార్డ్ నమోదు లాంఛనంగా ప్రారంభం

- డిజిటల్ ఫ్యామిలీ కార్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలు
- అటవీ, పర్యాటక దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు ద్వారానే సంక్షేమ పథకాలు అమలవుతాయని అటవీ,పర్యాటక, దేవదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. వరంగల్ దేశాయిపేటలో గురువారం ఫ్యామిలీ డిజిటల్ కార్డు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జీ డబ్ల్యూసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకా డే అధ్యక్షత వహించగా మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు. అనంతరం మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ పదేళ్ల కాలంలో బీఆర్ఎస్‌పాలనలో కనీసం రేషన్‌కార్డులు ఇవ్వకపోగా ఇపుడు అవి చేయలేదు అవి చేయలేదని అంటున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులకు కమిషన్ల కోసం మాత్రమే కాళేశ్వరం ప్రాజెక్టు వంటి ప్రాజెక్టులు నిర్మాణాలు చేపట్టారన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్‌పాలనలో నిరుపేదలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల్లో రాజీవ్ ఆరోగ్యశ్రీ రూ.5 లక్షల నుండి రూ.10లక్షలకు పెంచామని, 500 కే గ్యాస్ సిలిండర్,ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్‌సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. మహిళల పేరు మీద మంజూరు చేస్తున్న డిజిటల్‌కార్డులో కుటుంబ వివరాలు ఉంటాయని అన్నారు. 100 శాతం డిజిటల్ కార్డులు అంది స్తామని అన్నారు. నియోజకవర్గంలో 3500 ఇండ్లు త్వరలో మంజూరు అవుతాయని, అదేవి ధంగా నిరుపేదలైన వారికి డబుల్ బెడ్‌రూమ్‌లో ఇవ్వబోతున్నామని తెలిపారు. సిలిండర్ కొనేటప్పుడు వినియోగదారులు 500 రూపాయలకే సిలిండర్ ఇచ్చేటట్లు కంపెనీ యాజమాన్యంతో మాట్లాడుతున్నామని అన్నారు. త్వరలో రూ.500 చెల్లించి నేరుగా సిలిండర్ తీసుకోవచ్చని తెలిపారు. నిరుపేదలకు సంక్షేమమే తమ ధ్యేయమని నిస్వార్థంగా సేవ చేయడానికి ఉన్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ కార్పొరేటర్ కాబట్టి కవిత, 13వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి, 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజ్ కుమార్, అనిల్ కుమార్, వసుకుల బాబు, కాంగ్రెస్ నాయకులు అయుబ్, చిప్ప వెంకటేశ్వర్లు, బొట్ల ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి, రాజేష్ కుమార్, రమేష్, సర్జన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

పేదల గుడిసెల జోలికొస్తే చూస్తూ ఊరుకోం

- సీపీఐ(ఎం) కాశిబుగ్గ ఏరియా కార్యదర్శి బషీర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



హైడ్రా పేరుతో పేదల గుడిసెల జోలికొస్తే చూస్తూ ఊరుకోమని సీపీఐ(ఎం)కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహ్మద్ బషీర్ అన్నారు. సిపిఎం కాశీబుగ్గ ఏరియా కమిటీ పరిధిలోని ఎంహెచ్‌నగర్‌లో శాఖ మహాసభలు గురువారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బషీర్ మాట్లాడుతూ హైడ్రా పేరుతో సమయం సందర్భంలేకుండా పేదలను కన్నీరుపెట్టిస్తూ వారి జీవితాలను చెల్లాచెదురు చేస్తున్నాయన్నారు. చిన్న వడ్డేపల్లి చెరువు సమీపంలో 21 ఏళ్ల క్రితం ఎంహెచ్‌నగర్‌లో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న వారికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నిరుపేదలకు ఇండ్లు కట్టిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ఇప్పుడు హైడ్రాపేరుతో ఉన్న ఇళ్లనుకూల్చడం ఏమిటని ప్రశ్నించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు దామెర రమేష్, దార రమాదేవి, రాజు, మున్ని, సుశాంత్, కృష్ణయ్య, హసీనా, చందన తదితరులు పాల్గొన్నారు.

లైంగికదాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ-చెన్నారావుపేట

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజేష్‌రెడ్డి గురువారం తెలిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికను అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడ్డాడని తెలిపారు. అంతేకాక ప్రేమ పేరుతో మోసం చేశాడని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

నవతెలంగాణ-గీసుగొండ

పకడ్బందీగా బైకు దొంగను గీసుగొండ పోలీసులు చాకచక్యంగా పట్టుకుని గురువారం రిమాండ్‌కి తరలించారు. సీఐ బాబులాల్ కథనం ప్రకారం మండలంలోని ఊకల్ క్రాస్‌వద్ద ఎస్సై కుమార్ ఆధ్వర్యంలో బైక్ తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన తమిళనాడుకు చెందిన పెరుమాళ్ గోపీనాథ్ (27) అనేవ్యక్తి వద్ద గల బండి నెంబర్ ఏపీ20ఏపీ 2364 పరిలించగా చింతలపల్లి రైల్వేస్టేషన్లో పనిచేసే పడమరకోటకు చెందిన మైదా మహేష్ వాహనంగా గుర్తించారు. వాహన దొంగను పోలిస్ స్టేషన్‌కి తీసుకువెళ్ళి జ్యుడీషియల్ రిమాండ్ కి పంపామని తెలిపారు.

ఆరోపణ నిరూపిస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా

- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి కొండ సురేఖ చేసిన ఆరోపణ నిరూపిస్తే తాను రాజకీయాల నుండి తప్పుకుంటానని వరంగల్ తూర్పు మాజీఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. కేటీఆర్‌పై మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం లేబర్‌కాలనీ జంక్షన్ వద్ద మాజీ ఎమ్మెల్యే నరేందర్ ఆధ్వర్యంలో భారీధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేటీఆర్ పై మంత్రి వ్యాఖ్యలు సిగ్గుచేటని, మంత్రి చేసిన సవాలు నిరూపిస్తారా లేదా క్షమాపణ చెబుతారో తేల్చుకోవాలన్నారు. మంత్రి సురేఖ చేసిన సవాలు నిరూపిస్తే తాను రాజకీయాలు ఉండే శాశ్వతంగా తప్పుకుంటానని, నిరూపించకుంటే మీరు రాజకీయాలకు దూరంగా ఉంటారా అని మంత్రి సురేఖను ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల బాధలను పట్టించుకోకుండా హైడ్రా అని కొత్త డ్రామా తెర మీద తెచ్చి పేద ప్రజల జీవితాలతో ఆడుకుంటుందన్నారు. మంత్రి కేటీఆర్ పై చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనుకకు తీసుకోవాలని లేనిపక్షంలో భవిష్యత్‌లో తీవ్రమైన నిరసనలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మరుపల్ల రవి మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లకు గౌరవ వేతనం ఇవ్వాలి

నవతెలంగాణ-నర్సంపేట

రేషన్ డీలర్‌లకు గౌరవ వేతనం రూ.5వేలు, కమీషన్ రూ.300లు పెంచాలని రేషన్‌డీలర్‌ల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు దారావత్ మోహన్ నాయక్ కోరారు. గురువారం సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ రేషన్‌డీలర్‌లకు గౌరవవేతనం, కమీషన్ పెంచుతామని మేనిఫెస్టో ద్వారా హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి డీలర్ ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఖచ్చితంగా అమలు చేస్తుందని డీలర్లకు ఇచ్చిన హామీప్రకారం గౌరవ వేతనం అందించే దిశగా సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఖానాపురం మండల అధ్యక్షులు రవీందర్, మాజి అధ్యక్షులు రాంనారాయణ, మోహన్‌రెడ్డి, సాహెబ్ హుస్సేన్, నల్లబెల్లి చంద్రాచారి, నర్సంపేట రేషన్‌డీలర్లు చంద్రు, సుధాకర్, శ్రీణుబాబు, కిషన్, సంపత్, పంజాల వెంకట్ గౌడ్, శ్రీను, చిరంజీవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రణాళికలు : మంత్రి సురేఖ

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్రంలో కాకతీయుల కాలంలో నిర్మించిన పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం వెంకట్రామ జంక్షన్ సమీపంలోని కనకదుర్గమాత దేవాలయంలో అధ్యక్షుడు మీసాల ప్రకాష్ ఆధ్వర్యంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాలను మంత్రి కొండ సురేఖ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుండి విజయదశమి వరకు 12రోజులపాటు జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా, బల్దియా మేయర్ గుండు సుధారాణి, డీసీ శ్రీకాంత్ రావు, ఏసీ సునీత, కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్ ఆలయ కమిటీ అధ్యక్షుడు మీసాల ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు, సురేష్, సరోజన, వేణు, వెంకటేశ్వరరావు, ప్రభాకర్, శారద, తదితరులు పాల్గొన్నారు.

మాది పేదల ప్రభుత్వమే కానీ పెద్దల ప్రభుత్వం కాదు







- రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-పర్వతగిరి

మాది పేదల ప్రభుత్వమే కానీ పెద్దల ప్రభుత్వం అసలే కాదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మండల పరిధిలోని చౌటపల్లి గ్రామంలో గురువారం పలు గ్రామాల రోడ్లపనులకు వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, వరంగల్ ఎంపీ కడియం కావ్యలతో కలిసి శంకుస్థాపనలు చేశారు. చౌటపల్లిలో రూ.60లక్షలతో నిర్మించిన నూతనభవనం,500మెట్రిక్ టన్నుల గోదాములు, రూ.1.40 కోట్లతో నిర్మించిన సొసైటీభవనాన్ని, అలాగే రూ.13 కోట్ల తో పర్వతగిరి మండల పరిధిలోని వివిధరోడ్ల నిర్మాణం కోసం కొంకపాక నుంచి షాపూర్ వరకు రూ.2కోట్లతోరోడ్డు, కొంకపాక నుంచి జమాల్‌పురం వయా వడ్లకొండ చెరువు వరకు 2 కోట్ల 57 లక్షలతో వేసే రోడ్డు, జమాల్ పురం నుంచి వడ్లకొండ 2 కోట్ల 40 లక్షలతో రోడ్డు, పిఆర్ రోడ్డు నుంచి చింతకుంట తండా వరకు రూ.2 కోట్లతో రోడ్ల, అనంతారం నుంచి నల్లబెల్లి వరకు రూ.70 లక్షలతో వేసే రోడ్డు అనంతారం నుండి లోహిత వరకు రూ.1.80కోట్లతో వేసే రోడ్లకు శంకుస్థాపన చేశారు.

అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు మేనిఫెస్టోలో పొందుపరిచిన ఒక్కొక హామీని అమలు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం హయాంలో అప్పుల వలయంలో చిక్కుకుందని ఆ వడ్డీలు కట్టడమే కాకుండా,నేడు ప్రజా సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకుని పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ప్రభుత్వం ఒక్కటేనన్నారు.రైతు సంక్షేమం కోసం ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసిందన్నారు.

అనంతరం వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిందని, రైతు పక్షపాతి ప్రభుత్వమన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ పంచాయతీ రాజ్ శాఖ నుంచి సుమారు 12కోట్ల రూపాయల నిధులు కేటాయించిన మంత్రి సీతక్క కతజ్ఞతలు చెప్పారు.ఇచ్చిన మాటప్రకారం కట్టుబడి ఉండి రాష్ట్రంలో 6 గ్యారంటీలను పేదలకు అందిస్తున్న గొప్ప ప్రభుత్వం మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్నారు.

అలాగే పర్వతగిరి మండల కేంద్రంలో 24గం. ల పీహెచ్ ఆసుపత్రి ఉందిని దానిని 30పడకల ఆసుపత్రి మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎంపీ కావ్యలు కృషి చేయాలన్నారు. పర్వతగిరి గడ్డనపుట్టి మొన్న పారిస్ ఒలంపిక్‌లో పరుగు పందెంలో 3వ స్థానం సాధించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్టలు తీస్కొని వచ్చిన జీవంజీ దీప్తికి అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సరంలోనే పలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్, బీజేపీ నాయకులు ఓర్వలేక మహిళల ప్రజా ప్రతినిధులనీ చూడకుండా అగౌరవపరుస్తున్నారన్నారు. ప్రతిపక్షనాయకులు మరల ఇలాంటివి పునరావృతమైతే మా పార్టీ నాయకులు కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నెని రవీందర్‌రావు, స్టేట్ ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ భాస్కర్, ప్రజా ప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ సంధ్యరాణి, జెడ్పీ సీఈవో రాంరెడ్డి, మండలప్రత్యేక అధికారి నీరజ, స్థానిక తహశీల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీఓ ఎం.శంకర్, ఎంపీఓ పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పిస్తాం, సొంత ఇంటి కలను నెరవేరుస్తాం

ములుగు : రానున్న కొద్ది కాలంలోనే జిల్లాలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని, ఆయా శాఖల అధికారులు మంజూరైన రోడ్ల పనులను త్వరత గతిన పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా జంగాలపల్లి క్రాస్ నుండి ఎరుకల వాడ వరకు రూ.80 లక్షలతో నిర్మించిన రోడ్డుపనులను జిల్లా కలెక్టర్ దివాకరటిఎస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పంచాయతీరాజ్, ఐటీడీఏ, ఆర్అండ్‌బి శాఖల ద్వారా దాదాపు రూ.140 కోట్లతో రోడ్డు పనులను చేపడుతున్నామని, 30సంవత్సరాల గ్రామీణ ప్రాంతాల ప్రజల కల నెరవేరబోతున్నదని అన్నారు. ఆయా శాఖల అధికారులు చేపట్టిన రోడ్డు పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేసే విధంగా చొరవ చూపాలని, ఇటీవలనే 33 కోట్ల రూపా యలతో జంగాలపల్లి నుండి అంకన్నగూడెం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ములుగుజిల్లా పర్యాటక ప్రాంతంగా ప్రసిద్ధికి ఎక్కడంతో పాటు యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప, దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతర సమ్మక్క సారలమ్మ లక్నవరంసరస్సు లాంటి ప్రాంతాలకు జాతీయ రహదారితో అనుసంధానం చేస్తూ రోడ్డువిస్తరణ కార్యక్రమాలను చేపట్టబోతున్నామని స్పష్టం చేశారు. అత్యవసర సమయంలో ప్రతి ఒక్కరికి రోడ్డుతో అవసరం ఉంటుందని దీనిని దష్టిలో ఉంచుకొని రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ములుగు నియోజకవర్గానికి గతంలో 3 వేల 500 వందల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా నిరుపేదలకు అధిక మొత్తంలో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ఉద్దేశంతో 5000 ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, రానున్న రోజులలో ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. త్వరలో నిరుపేదలకు రూ.5లక్షలతో ఇందిరమ్మ పేరుతో నిర్మించే ఇంట్లో నిర్మాణ పనులను పూర్తిచేసి సొంత ఇంటి కలలు నెరవేరుస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇన్‌చార్జ్ సంపత్ రావు, ట్రైబల్ వెల్ఫేర్ ఈ ఈ వీరభద్రం, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రభుత్వ లక్ష్యం

- అటవీ, పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ



నవతెలంగాణ-వరంగల్

మత్స్యకార కుటుంబాల్లో సిరులతో వెలుగులు నింపడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయశాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన 100శాతం రాయితీతో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదాతో కలసి మంత్రి లాంఛనంగా ప్రారంభించి వరంగల్ పట్టణం లోని ఉర్సు రంగసముద్రంలో చెరువులో చేపలను వదిలారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మత్స్యకారులకు ఉచిత చేపల పంపిణీ ఒక వరమన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ అనుబంధ రంగాల్లో వెలుగు నింపేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. చేపపిల్లల పంపిణీ గ్రామాల్లో పండగ వాతావరణం లో జరగాలని సూచించారు. ఈ ఏడాది భారీ వర్షాలకు చెరువులు నీటి వనరులన్నీ జలకల సంతరించుకున్నందున మత్స్యకారుల కుటుంబాలు సిరులు కురవాలని ఆకాంక్షించారు. చేపలను పంపిణీ చేయడమే కాకుండా ఆచేపలను పట్టు కునేందుకు మత్స్యకారులకు వలలు, తెప్పలు ఇవ్వడంతోపాటు చేపలను నిల్వ చేసుకునేందుకు ఐస్ బాక్సులు వాటిని విక్రయించేందుకు ద్విచక్ర, ఫోర్ వీలర్ వాహనాలు సైతం రాయితీపై మంజూరుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు అండగా నిలుస్తుందన్నారు.

రాష్ట్రం ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా మత్స్య సంపదపై దృష్టిసారించగా, కేంద్ర ప్రభుత్వం కూడా మత్స్య సంపద పెంపొందించేందుకు పలు ప్రోత్సాహకాలు అందజేస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన పథకం క్రింద పలు రకాలుగా మత్స్య సంపద పెంపొందించేందుకు ఎస్సీ,ఎస్టీ, జనరల్, సామాజిక వర్గాలకు రాయితీపై ప్రోత్సాహకాలను అందజేస్తుందని, ఆయా పథకాలను సద్వినియోగం చేసుకొని మత్స్యకారులు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలన్నారు. రంగసముద్రంలో ఉన్న గుర్రపు డెక్క, పిచ్చిచెట్లను తొలగించి చెరువును శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి జిల్లాలోని 707 చెరువులు మరి ఒక రిజర్వాయర్లలో 194.127 లక్షల చేప పిల్లలు 100శాతం సబ్సిడీపై పంపిణీ చేయుటకు ప్రణాళిక సిద్ధం చేసి నెల రోజుల్లోగా 100 శాతం పంపిణీ చేయుటకు అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. వరంగల్ పట్టణంలోని రంగసముద్రం చెరువులో 50 హెక్టార్ల నీటి విస్తీర్ణం కలిగి ఉన్న చెరువులో నిబంధనల మేరకు 50 శాతం చేప పిల్లలను పంపిణీ చేశామని, అందులో 10వేలు బొచ్చేరకం, 12500 రోహురకం, 2500 మెరిగే రకం మొత్తం 25 వేల చేప పిల్లలను చెరువులో వదలడం జరిగిందన్నారు. ఉర్సు మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి గత ఏడాది 40 టన్నుల చేపల దిగుబడి రాగా రూ.20లక్షల ఆదాయం సమకూరిందన్నారు. 100 శాతం సబ్సిడీపై నాలుగు చెరువులో 12.14 లక్షల రొయ్య పిల్లలను పంపిణీ చేయుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, చింతాకుల అనిల్, జిల్లా మత్స్యశాఖ అధికారి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు వేసవిలో చలివేంద్రాలు కావద్దు





నవతెలంగాణ-సంగెం

చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ మంచి పుస్తకం కొనుక్కో అనే నానుడి గుర్తు చేస్తూ గ్రంథాలయాలను వేసవిలో చలివేంద్రాలుగా అన్ని కాలాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండి.రియాజ్ అన్నారు. తీగరాజుపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రజా గ్రంథాలయంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. రైతు వేదిక ప్రాంగణంలో మొక్కలను నాటారు. అంతకుముందు గ్రామ ప్రజలు, మహిళలు కోలాటాలు, డప్పు చప్పులతో ఘనస్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు వేదికలో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రంథాలయాల ఏర్పాటుకు కషి చేస్తానాని, ఇం దుకు అవసరమైన నిధులను మంజూరు చేస్తానని అన్నారు. ప్రజా గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని, గ్రంథాలయంలో అవసరమైన పుస్తకాలను సమకూర్చితానని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రంథాలయాలను గ్రామ ప్రజలు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా గ్రంథాలయాలు ప్రతి గ్రామంలో అవసరమని, ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటుకు ఒక గదిని కేటాయించాలన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలలో ప్రాధాన్యత క్రమంలో భాగంగా ఒక్కొక్కటి అమలు చేస్తూ, ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేరుస్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్, ప్రొఫెసర్ వాసం శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు శ్రీనివాసరెడ్డి, అంజన్ రావు, జనగాం రమేష్, పాషా, వీరమ్మ మాజీ సర్పంచులు రమాగోపాల్, కిషోర్,మంగ్యానాయక్, విలాసాగరం వెంకటేశ్వర్లు, యూత్ నాయకులు అశోక్, మురళి, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి : దాస్యం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గత రెండు రోజులుగా సురేఖ తోటి మహిళలను అని కుడా చూడకుండా చేస్తున్న విమర్శలు చాలా బాధాకారం మహిళా మంత్రిగా ఆమె మాట్లాడిన మాటలను మహిళాలోకం ఖండిస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం హన్మకొండలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, నన్నపనేని నరేందర్‌లతో కలిసిఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలు బతుకమ్మ పండుగ ఆనందంగా గడుపుతున్న సందర్భంలో మంత్రి సురేఖ చర్యల ద్వారా మహిళలు బాధపడుతున్నారన్నారు. మూ సీ వెంట ప్రభుత్వం చేస్తున్న చర్యలకు, కేటీఆర్ కి బీఆర్ఎస్ పట్ల ప్రజలు చూపుతున్న ప్రేమను తట్టుకోలేకే విమర్శించడమే లక్ష్యంగా చేసుకుంటున్నారు అన్నారు. హైడ్రాపేరుతో బెదిరింపులకు పాల్పడుతోందని,మూసీపేరుతో రూ. 1.5లక్షల కోట్లు దోపిడీ దిగుతుందన్నారు. మంత్రి హోదాలో ఉండి ఇతరుల కుటుంబ విషయాలు మాట్లాడడం సబబుకాదనే విషయంకూడా తెలియకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా కేటీఆర్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్లు నాగూర్ల వెంకటేశ్వర్లు, మర్రి యాదవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి రజనీకాంత్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

విదేశీ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

విదేశీ ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్, ప్రభుత్వంలోని కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ తెలంగాణా నుండి అర్హత కలిగిన నైపుణ్యం కలిగిన, సెమీస్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేస్ మెంట్ ను సులభతరం చేయ డానికి కృషి చేస్తున్నది. గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా,జర్మనీ, హంగేరి, జపాన్, పోలాండ్, రోమేనియా, యూఏఈ, సౌదీ, యూకే వంటి వివిధ దేశాలలో వివిధ ప్రభుత్వ , ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది.యూ ఏ ఈ దుబాయ్ లో బైక్ రైడర్స్, డెలివరీబాయ్స్ జాబ్ రోల్ కి అధిక డిమాండ్ ఉంది. కావున అభ్యర్థులు తప్పనిసరిగా ఇండియన్ టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ,21నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉండాలి. ఆకర్షణీయమైన జీతం ప్యాకేజీతో, సురక్షితమైన, చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా రిక్రూట్మెంట్ ప్రక్రియను సులభతరం చేయడంలో టామ్ కామ్ సహాయం చేస్తుంది. ఆసక్తి,అర్హత గల అభ్యర్థులు తమ అప్డేట్ రెజ్యూమ్‌ను tomcom.resume@gmail.com పంపాలని కోరారు. ఇతర వివరాలకు www.tomcom.telangana.gov.in, 94400 51285/94400 48500/97010 40062/94400 51452 సంప్రదించాలని డి ఈ ఓ మల్లయ్య తెలిపారు.

కులవివక్ష రూపుమాపడంలో కేంద్రం విఫలం

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్

నవతెలంగాణ-నయీంనగర్



హనుమకొండ వెస్ట్ మండల కమిటీ ఆధ్వర్యంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం మండల కార్యదర్శి దానబోయిన రాంబాబు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ జెండా ఆవిష్కరణ సంఘం ఆవిర్భావ దినోత్సవా కార్యక్రమానికి బొట్ల సారంగం అధ్యక్షత జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కె వి పేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ హాజరై మాట్లాడుతూ కుల వివక్షత రూపాలని అరికట్టే దాంట్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయి దళితులకు రక్షణ కరువు తుంది. 1998లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కుల వీక్ష వ్యతిరేక పోరాట సంఘం ఏర్పడింది ఏర్పడిన నాటి నుంచి కుల వివక్షత అంటరానితనం పై గ్రామాలలో పట్టణాలలో వేలాదిమంది కార్యకర్తలతో సర్వేల అధ్యయనం నిర్వహించి సుమారుగా 128 రకాల విక్ష రూపాలను వెలికి తీసినది అలాగే ఎస్సీ ఎస్టీ పున్న్య కమిషన్ ఏర్పాటు కోసం దశలవారి పోరాటాలు 2004 నుండి 2013 వరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సాధన కోసం దళితులపై జరుగుతున్న దాడుల ,దౌర్జన్యాల వ్యతిరేకంగా నిర్వహించిన బాధితులకు బాసటగా ఉందని అన్నారు. ఇప్పటికీ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలుగా వస్తున్న ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ లేని కుల వ్యవస్థ ఈ యొక్క భారతదేశంలోనే..కాదు మనం నివసిస్తున్న గ్రామంలో... వార్డులలో.. గ్రేటర్ వరంగల్ నగరంలో కూడా కనీసం జీవించడానికి కిరాయి ఇల్లు కోసం వెళ్లిన మీది ఏ కులం అని అడిగే పరిస్థితులు ఉన్నాయని అలాగే నగరంలో దళితవాడలో కమ్యూనిటీ హాల్స్ స్మశాన వాటికల పడారి గోడలు ,రోడ్లు, డ్రైనేజీ, కనీస మౌలిక సదుపాయాలు అగ్రవర్ణాల కాలనీలతో పోలిస్తే వివక్షతని ఎక్కువగా కనబడుతుంది సౌకర్యాలు లేక అనేక రకాల ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పుడున్న కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి ఎక్కువగా ఇంకా దళిత గిరి 300 రెట్లు దాడులు పెరిగాయని భారత రాజ్యాంగాన్ని మార్చి మను ధర్మ శాస్త్రాన్ని తప్పకుండా అమలు చేస్తాను భారత ఆలోచనతో దేశంలో ఉన్న ప్రజల మధ్య కులం పేరుతో మతం పేరుతో వారి యొక్క ఐక్యత ని చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఇప్పటికీ కులాంతర వివాహం చేసుకున్న వారిపై హత్యలు కుల బహిష్కరణలు నిరంతరం దళిత మహిళలపై అత్యాచారాలు కొనసాగుతూనే ఉన్నాయని వీటి కోసం నికరంగా నిరంతరం పోరాడే సంఘం ఏదైనా ఉంటే అది కె వి పి ఎస్ అని ఆయన అన్నారు ఈ యొక్క సంఘం ఆశయ సాధన కోసం మనందరం కృషి చేయాలని ఆయన కోరారు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో మండల నాయకులు వాటం శేఖర్, రావుల సోంబాబు, తౌటం గోపి, నరేందర్, రామస్వామి, పులి శ్రీను, రమేష్ దానబోయిన రమేష్, తవుటం చందర్, దానబోయిన నరేష్, టీ రాజు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ అవార్డు గ్రహీత పోస్ట్‌మెన్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూర్ మండల కేంద్రం లోని పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న వీర్ల విద్యా సాగర్ సేవలు గుర్తించి. ఇటీవల ఎన్ జి ఓ ఎస్ సేవ సర్వీస్ వారు జాతీయ సేవరత్న అవార్డు అందచేశారు. చాలా అభినందనీయం దూడం భాస్కర్ మాట్లాడుతూ డిజిటల్ ఆన్ లైన్ మెయిల్ ఇంటర్ నెట్ లాంటి సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ పోస్ట్ మెన్ సేవలు మరువలేనివి సమయం పాలన అంకితభావం తో పని చేస్తున్న వీర్ల విద్యాసాగర్ రెడీ మార్ రైట్ టూ ఇన్ఫర్మేషన్ ఆర్గనై జెషన్ షన్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు దూడం భాస్కర్ వీర్ల విద్య సాగర్ ను శాలువా తో సత్కరించి అభినందనలు తెలియ చేశారు. భాస్కర్ వెంట తిరుమల గిరి గ్రామానికి చెందిన దూడం రమేష్ , బయ్యా పైడి, బూర పెద్ద రమేష్, తిరుమలగిరి గ్రామం నుండి ప్రత్యేక అభినందనలు తెలియ చేశారు తదితరులు పాల్గొన్నారు

అకాడమిక్ వీసీలు కావాలి : అకుట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రాజకీయ ప్రలోభాలకు లొంగని మంచి అకాడమిక్ అనుభవం కలిగిన వారిని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమించాలని కేయూ సెర్చ్ కమిటీ సభ్యులైన జేఎన్‌టీయు ప్రొఫెసర్ ఆవుల దామోదరం (కేయూ ఈసీ నామినీ), జమ్మూ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ సంజీవ్ జైన్ (యూజీసీ నామినీ) లకు అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యుని వర్సి టీ టీచర్స్ (అకుట్) జనరల్ సెక్రటరీ డాక్టర్ మామిడాల ఇస్తారి ఈ మెయిల్ ద్వారా కోరారు.

పనుల్లో నాణ్యతతో ఉంటేనే బిల్లుల చెల్లింపులు

- గ్రేటర్ మున్సిపల్ కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే

నవతెలంగాణ-వరంగల్



అభివృద్ధి పనులలో నాణ్యతతోఉంటేనే బిల్లుల చెల్లింపు జరుగుతోందని వరంగల్ మహానగర పాలక సంస్థ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. గురువారం బల్దియా ఆధ్వర్యంలో 13 డివిజన్‌లో పూర్తిచేసిన అభివృద్ధి పనులకు బిలుల చెల్లింపు నిమిత్తం పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా 13వ డివిజన్లోని ఎంహెచ్‌నగర్, చైతన్య కాలనీ, గణేష్ నగర్ ప్రాంతాల్లో నిర్మించిన అంతర్గత సిసి, రోడ్లు, డ్రైన్‌ల నాణ్యత, రోడ్ వెడల్పు, లోతు పరిశీలిం చినారు. ఎంబిరికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేస్తామని, నాణ్యతతో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామన్నారు. పనులు నిర్దిష్ట గడు వులోగా జరిగేలా ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీనివాసరావు, డిఈ రంగారావు, ఏఈ కే.మూర్తి, ముజమ్మిల్‌పాల్గొన్నారు.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు



- వారానికి 35 గంటల పరిధినాల కోసం పోరాటాలు
- ఘనంగా డబ్ల్యూఎఫ్‌టీయూ 79 ఆవిర్భావ దినోత్సవం
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచకార్మిక సంఘాల సమైఖ్య (డబ్ల్యూఎఫ్‌టీయు) 79వ ఆవిర్భావదినోత్సవం గురువారం సీఐటీయూ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా అంతర్జాతీయ కార్మిక వర్గ ఐక్యత వర్ధిల్లాలి, యుద్ధంవద్దు, శాంతి వర్ధిల్లాలి సామ్రాజ్య వాదం నశించాలి, కార్మికులకు గౌరవప్రదమైన వేతనాన్ని ఇవ్వాలి డబ్ల్యూఎఫ్‌టియు జిందాబాద్, సిఐటియు జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా టి.ఉప్పలయ్య అధ్యక్ష తన జరిగిన సభలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మిక సంఘాల సమైక్య డబ్ల్యూ ఎఫ్‌టియు అక్టోబర్ 3న ఆవిర్భవించి నేటికి 79 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు.

డబ్ల్యూఎఫ్‌టియు సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కార్మికవర్గ ఐక్యత కోసం ప్రపంచ కార్మికులను ఐక్యంచేస్తూ వారి హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తుందని ఆయన తెలిపారు కార్మికుల జీవన పరిస్థితుల మెరుగుదల కోసం డబ్ల్యూఎఫ్‌టియు కృషి చేస్తుందని వారానికి ఐదు రోజులు 35 గంటల పని దినంకోసం ప్రపంచవ్యాప్తంగా పోరాటాలు నడుస్తున్నాయని ఆయన తెలిపారు సామ్రాజ్యవాదం బహుళ జాతికంపెనీలు కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ప్రపంచీకరణ విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారి సామ్రాజ్య దేశాలు చిన్న దేశాలపై యుద్ధాన్ని ప్రకటించి యుద్ధోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ ప్రజల జీవనప్రమాణాలను పూర్తిగా దెబ్బతీస్తున్నాయని రమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.

విద్య, వైద్యం సామాజిక స్థితిగతులను కార్మికులకు అందేవిధంగా రాబోవు కాలంలో ఐక్య ఉద్యమాలు చేయాలని రాగుల రమేష్ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ పుల్లా అశోక్, బొల్లారం సంపత్, జిల్లా కమిటీ సభ్యులు ఆలకుంట్ల యాకయ్య, నవనీత, యశాబాబు, ఎ.మల్లయ్య, ఎం.శ్రీనివాస్, నాగరాజు, రమ, సునీత, మణమ్మ, లీలతోపాటు కార్మికులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డుల ఆధారంగానే రేషన్‌కార్డుల జారీ





- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ఫ్యామిలీ డిజిటల్‌కార్డుల ఆధారంగానే రేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట 48వవార్డులోని రామాలయం వీధిలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వేను ప్రారంభించి మాట్లాడుతూ 48వ వార్డు, 10వ వార్డులను పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి ఇక్కడ నుంచే సర్వే ప్రారంభించినట్లు తెలిపారు. ఈ డిజిటల్ కార్డుల వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని వీటి ద్వారా ప్రభుత్వానికి చాలా సమాచారం అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రజలకు ఏదైనా పథకం ఇవ్వాలన్నప్పుడు వీటి ఆధారంగానే అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి ఈ ఫ్యామిలీ డిజిటల్ కార్డులజారీకి చాలా శ్రద్ధ తీసుకుంటూ త్వరగా కార్డులు జారీకి ఏర్పాట్లు చేశారన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ 48వ వార్డులో జాబితాలో ఉన్న కుటుంబాల వివరాలు ప్రింట్ చేసిఇవ్వడం జరిగిందని, వీటి ప్రకారం చనిపోయిన వారిని తీసివేస్తూ కుటుంబంలో జన్మించిన, కొత్తగా వచ్చిన వారిని చేర్చడం, కొత్తగా మారిన కుటుంబాల వివరాలను చేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. కుటుంబంలో మహిళను కుటుంబ పెద్దగా పరిగణించి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. తాళాలు వేసి ఉంటే లేదా సర్వే వారు వచ్చినప్పుడు లేని వారి వివరాలను అవార్డులో ఒకచోట సర్వేచేసిన చేసే వారిని ఉంచడం జరుగుతుందని వారు సర్వే చేసే వారి దగ్గరికి వచ్చి నమోదు చేసుకోవచ్చని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ కార్డులు ఇవ్వాలనిఉద్దేశంతో ఉందని దానిని మీరందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

జిడబ్ల్యూఎం సి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ 48, 10 వార్డులు పైలెట్ ప్రాజెక్టుగా గుర్తించి సర్వే కొరకు 12 టీంలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ వెంకటేష్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గొడిశాల రవీందర్, కాజీపేట తహశీల్దార్ బావ్‌సింగ్, వార్డు అధికారులు, బిల్‌కలెక్టర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

డిజిటల్ కార్డు సర్వేను సద్వినిగం చేసుకోవాలి : మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ

పరకాల : డిజిటల్ కార్డు సర్వేను స్థానిక ప్రజలు సద్వినిగం చేసుకోవాలని మున్సిపల్ చైర్పర్సన్ సోదా అనితరామకృష్ణ అన్నారు. గురువారం పట్టణంలోని 2వ వార్డులో డిజిటల్‌కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి ధ్యేయంగా అందిస్తున్న సంక్షేమ పథకాలను పొందేందుకు అనుకూలంగా డిజిటల్ సర్వేకార్డు ఉపయోగపడుతుందని ఈసర్వేను ప్రజలందరూసద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని తెలిపారు .అనంతరం అధికారులు సర్వే చేసిన సర్టిఫికెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, కౌన్సిలర్లు సారయ్య, నల్లెల జ్యోతి ,శనిగరపు రజిని ,వసుల లావణ్య, చందుపట్ల సుజాత, చంద్రమౌళి, జెమిని, సంపత్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఇంటింటా డిజిటల్ కార్డు సర్వే కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది ఎలా సర్వే చేపడుతున్నారని, స్థానిక మున్సిపల్ కమిషనర్ నరసింహ ఆధ్వర్యంలో ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు ,ఎంపీఓ భాస్కర్, తహశీల్దార్ వెంకటభాస్కర్‌లు ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు, సిబ్బందికి తగిన సూచనలను పొందుపరుస్తూ ప్రజల నుండి పూర్తి సమాచారాన్ని పొందుపరిచేలా చూడాలని ,తప్పులు జరగకుండా జాగ్రత్తలు పడాలని తెలియజేశారు.

ఈ సర్వే కార్డుల ద్వారా నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు న్యాయంగా అందుతాయని ఒకే కుటుంబం ఒకే కార్డు ఉండడం వలన ఎన్నో ఉపయోగాలు ఉంటాయని తెలిపారు.

ఆడపిల్ల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ



- ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మాడరాజు రమాదేవి

నవతెలంగాణ-నయీంనగర్

ఆడపిల్ల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ అని ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి మాడరాజు రమాదేవి అన్నారు. ఐద్వా హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాంనగర్ లోని, సుందరయ్య భావన్ రోడ్ లో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆడపిల్లలను పుట్టనిద్దాం, పెరగనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాంఅని ప్లకార్డులతో నినాదాలు చేస్తూ, బతుకమ్మ పాటలతో బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. అనంతరం మాడరాజు రమాదేవి మాట్లాడుతూ ఆడపిల్ల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ, ఈ పండుగ తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. బతుకమ్మ వచ్చిందంటే ఆడపడుచులకు చీరలు పంచిపెట్టి చేతులు దులుపుకోవడంలో ప్రభుత్వాలు తల మునుకలవుతున్నాయి, మహిళలను ఓటు బ్యాంకుగా మార్చుకునేందుకు పండుగలను సైతం ఓ ఎరగా వాడుకుంటున్నాయి .ఈ స్థితికి మూలమైన అమ్మాయిని కాపాడుకోవడంలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నాయని , ప్రతి ఏడాదికి పండుగ ప్రాధాన్యత పెరుగుతూనే ఉంది కానీ పండుగలు వస్తున్నాయి పోతున్నాయి సమానత్వం కనుచూపుమేరా కనిపించడం లేదన్నారు.ఆడపిల్ల మనుగడ ప్రశ్నగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

అత్యంత విషాదం, దేశం గుండెఝల్లుమనిపించిన కలకత్తా డాక్టర్ మౌనిక ఘటననే దీనికి నిదర్శనం, గుజరాత్ మరణ హోమంలో తన వారిని పోగొట్టుకున్న సామూహిక లైంగిక దాడి గురైన బిల్‌కిస్ భాను మరో సజీవ సాక్ష్యం తనకు జరిగిన అన్యాయానికి కుంగిపోకుండా పోరాటం చేసిన నిందితులను జైలు పంపిన సాహసవనిత అన్నారు. మహిళా రక్షణ ప్రభుత్వాల ప్రధాన బాధ్యత ఉండాలని పాఠశాల విద్య నుండే మహిళ సామానుత్వంపై విద్యార్థులు అవగాహన కల్పించాలని, అర్ధరాత్రి ఆడపిల్ల ఒంటరిగా నడిచినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం అన్న గాంధీజీ మాటలను నిజం చేసే విధంగా బతుకమ్మ పండుగ సాక్షిగా నిజమైన మహిళారక్షణ కల్పించినప్పుడే నిజమైన బతుకమ్మ సంబరాలుగా గుర్తించబడతాయని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో సుచరిత, మాలతి, మాధవి, రేణుక, ఎల్లమ్మ, లక్ష్మి, కల్పన, కావ్య, స్వప్న, రజిత, విజయ, రాజేశ్వరిలు పాల్గొన్నారు.

కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి : కుడా చైర్మన్ ఇనుగాల

నవతెలంగాణ-వరంగల్

కళాక్షేత్రం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి అధికారులను ఆదేశించారు.గురువారం కళాక్షేత్రాన్ని వైస్ చైర్మన్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.ఈ సందర్భంగా కళాక్షేత్రం లోగల ఆడిటోరియంలో సిల్వర్ స్క్రీన్‌పై డాక్యుమెంటరీని ఇరువురు వీక్షించి ప్రసార సమయంలో వీడియో, ఆడియోలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. కాళోజీ జీవిత ఘటనలు తెలిపే ఫోటోగ్యాలరీని పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి ప్రారంభానికి సన్నద్ధంగా తీర్చిదిద్దాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, హెచ్ఓ రమేష్, ఏఈ రాగి శ్రీకాంత్, సతీష్ పాల్గొన్నారు.



విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం సాధించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

పోలీస్ అధికారులు అప్పగించిన పనుల్లో రాణించాలంటే వత్తిలో నైపుణ్యం సాధించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. జోనల్‌స్థాయి పోలీస్‌డ్యూటీ మీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ప్రారంభించారు. జోనల్ పరిధిలో వరంగల్ కమిషనరేట్, ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కోత్తగూడెం జిల్లాలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటున్న డ్యూటీమీట్ పోటీలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటుచేశారు. ఈ డ్యూటీ మీట్‌లో పోలీస్ అధికారులు నిరం తరం నిర్వహించే విధులకు సంబంధించిఅధికారులు, సిబ్బందికి డ్యూటీ మీట్ ద్వారా తమ ప్రతిభ కనబర్చడం జరుగుతుంది. ఇందులో భాగంగా కంప్యూటర్, ఫోరెన్సిక్‌సైన్స్, ఫింగర్ ప్రింట్స్,హ్యాండ్లింగ్, ప్యాకింగ్ లిఫ్టింగ్,, బాంబ్ డిస్పోజల్, డాగ్‌స్క్వాడ్, ఫోటో, వీడియోగ్రఫీ విభాగాల్లో పోటీలను నిర్వహించబడుతాయి. ఈ పోటీల్లో విభాగాల వారిగా రాణించిన ఇద్దరి చొప్పున ఈ నెలలో హైదరాబాద్‌లో నిర్వహించబడే రాష్ట్ర స్థాయి ప్రథమ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలకు ఎంపిక చేయబడుతుంది.

ఈ పోటీలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ అధికారులు వృత్తినైపుణ్యం సాధించడం ద్వారా, నేరస్థులను త్వరితగతిన గుర్తించడంతోపాటు, ప్రజలకు సత్వరమేన్యాయం అందించగలమని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ రవి, జోనల్ ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపన కోసం కేవీపీఎస్ పోరాటం

- సంఘం జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య

నవతెలంగాణ-వేలేరు



సమ సమాజ స్థాపన కోసం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం అలుపెరగని పోరాటాలు సాగిస్తుందని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు ఓరుగంటి సాంబయ్య అన్నారు. మండల కేంద్రం వేలేరులో కేవిపిఎస్ 26వ వార్షికోత్సవ సభను మండల కన్వీనర్ వేల్పుల రవి అధ్యక్షతన జెండా ఆవిష్కరించి గురువారం ప్రారంభించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు సాంబయ్య మాట్లాడుతూ 1998 అక్టోబర్ రెండున ఆవిర్భవించిన కెవిపిఎస్ 26 సంవత్సరాలను పూర్తిచేసుకుని తన ప్రస్థానంలో దళిత ఉద్యమాల పట్ల ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించుకుందన్నారు. రాష్ట్రంలో 129 రకాల కుల వివక్షతలు జరుగుతున్నాయని పున్నయ్య కమిషన్ వే యించి దాని ద్వారా ఈ ప్రభుత్వానికి ఒక నివేదిక అందించే విధంగా పోరాడి సాధించిందని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం, కులాంతర వివాహితులకు రెండు లక్షల 50 వేల నగదు ప్రోత్సాహం, 101 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటివి సాధించి పెట్టిందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న కుల దురంకారహత్యలపై, దళితులపై జరుగుతున్న అనేకరకాల వివక్షతలపై నిరంతరం పోరాటం చేస్తుంది. కులాంతర వివాహేతులకు రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని, పెండింగ్‌లో ఉన్న నగదు ప్రోత్సాహ కలు వెంటనే విడుదల చేయాలని, ప్రతి నెల 30వ తేదీన గ్రీవెన్స్ డే ప్రకటించి అన్ని గ్రామాలలో, మండల కేంద్రాలలో సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ, కలెక్టర్, తహశీల్దార్ ఈ కార్యక్రమాల్లో పాల్గొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

ప్రజల్లో అవగాహన కల్పించి సమాజంలో ఉన్న అతి భయంకరమైన కుల, మత వ్యవస్థలను ధ్వంసం చేసి. సామాజిక, ఆర్థిక అసమానతులు లేని సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని, రాబోవు కాలంలో అన్ని రకాల వివక్షతలపై కెవిపిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించేందుకు ఈ వార్షికోత్సవ సభ స్ఫూర్తిగా ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలిపారు.

ఈ సభలో జిల్లా నాయకులు శీలం శ్రీనివాస్, మండల నాయకులు సాంబరాజు, నరసయ్య, మరియ, బొందమ్మ, భద్రయ్య, యాకూబ్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అనంతరం కెవిపిఎస్ మండల కన్వీనర్ గా వేల్పుల రవి, కో కన్వీనర్ గా మూడపు సాంబరాజు, గౌరవ సలహాదారులుగా మునిగడప నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

లైంగిక దాడులను అందరు ఖండించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

గురువారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో స్వర్ణ భారతి మహిళా సమాఖ్య సభ్యులకు లింగఆధారిత హింస నివారణ పై శిక్షణ కార్యక్రమం ఆత్మకూరు మండలంలో నిర్వహించారు. కార్యక్రమానికి డాక్టర్ పల్లె పాడు దామోదర్ హాజరై మాట్లాడారు.మహిళలపై జరుగుతున్న హింసను ప్రతిఒక్కరు ఖడించాలని, మహిళలు ఆడపిల్లలపై హింసను నివారించేందుకు సంఘటితంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత, సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవిరాజ్, సమాఖ్య కార్యదర్శి అరుణ, సీసీ శాంసన్, రజిని సర్వోదయ ఫీల్డ్ ఆఫీసర్ రవీందర్ మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

చలివాగు ప్రాజెక్టులో చేప పిల్లల విడుదల

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకొడపాక రెవెన్యూ శివారు పరిధిలోని చలివాగు ప్రాజెక్టులో మత్స్య సొసైటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం రూ.12 లక్షల విలువ గల ఆరు లక్షల చేప పిల్లలను సొసైటీ చైర్మన్ గండిరాజమౌళి, పాలకవర్గ డైరెక్టర్లు, సంఘ సభ్యుల సమక్షంలో విడుదల కార్యక్రమం చేపట్టగా ముఖ్యఅతిథిగా ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ పాల్గొని చేపలను పోశారు. చలివాగు ప్రాజెక్టులో చేపలు పట్టే మత్స్య కార్మిక సభ్యులు ప్రాజెక్టును చేపల కాంట్రాక్టర్కు ఇవ్వవద్దని ఇటీవల ప్రకటనలు జారి చేశారు. దీనిపై స్పందించిన సొసైటీ చైర్మన్ రాజమౌళి పాలకవర్గ సభ్యులు, సంఘ సభ్యులతో మాట్లాడి సొసైటీ ద్వారానే 30 లక్షల రూపాయలను రుణాలు తీసుకుని వచ్చి చేపలను ప్రాజెక్టులో పోయాలని తీర్మానించుకున్నారు. ఈ తీర్మానం మేరకు గురువారం ఆరు లక్షల చేప పిల్లలను ప్రాజెక్టులో విడుదల చేశారు. అతి త్వరలో మరిన్ని పిల్లలను విడుదల చేస్తామని చైర్మన్ రాజమౌళి తెలిపారు. ప్రాజెక్టును చేపల కాంట్రాక్టర్కు ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. సంఘ సభ్యులు కట్టిన రుసుము ప్రకారం 13 గ్రామాలకు చెందిన 1276 మంది సంఘ సభ్యులకు చేపల ద్వారా వచ్చే ఆదాయాన్ని సమానంగా పంచి ఇస్తామని భరోసా ఇచ్చారు. 9 నెలల వరకు మత్స్య కార్మికులు ఎవ్వరూ ప్రాజెక్టులో చేపల వేటకు వెల్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఐరబోయిన రాజు, ప్రధాన కార్యదర్శి మోరే నరేష్, డైరెక్టర్లు కుక్కల తిరుపతి, పల్లెబోయిన సురేష్, కుక్కల ఆనంద్, ఐరబోయిన తిరుపతి, మాజీ డైరెక్టర్ లు కూరాకుల శ్రీధర్, పల్లెబోయిన సదయ్య, 13 గ్రామాల సంఘ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తీజ్ ఉత్సవాలు

● హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బానోతు కాలనీలో గురువారం తీజ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. గత కొన్నేండ్లుగా భానోతి వీధిలో జరిగే తీజ్ ఉత్సవాల్లో పాల్గొంటున్నట్టు తెలిపారు. లంబాడాల ఆరాధ్య దైవం సీత్లా భవాని, సేవా భాయ, తీజ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారని అన్నారు. తొమ్మిది రోజుల పాటు నిష్టతో గోధుమ నారుకు నిరూపోస్తూ నిన్నటి రోజున గనుగోలు కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. శివపార్వతుల ప్రతిమలను ఊరేగిస్తూ తీజ్‌కార్యక్రమాన్ని ప్రచారం చేస్తారని, గురువారం 9వరోజు గోధుమ బుట్టలను నిమజ్జనం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీరా తిరుపతి, నాయక్, జమ్ము నాయక్, అజ్మీరా సమ్మయ్య నాయక్, సేవానాయక్, సోమ్లానాయక్, రాజునాయక్, సమ్మయ్యనాయక్, రాజేందర్‌నాయక్, రమేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలి

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

ఎల్ఆర్ఎస్-2020లో ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసిన దరఖాస్తులు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఐడీఓసీ కార్యాలయపు సమావేశపు హాలులో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణకు నియమించిన రెవెన్యూ, మున్సిపల్, గ్రామ పంచాయతి, ఇరిగేషన్ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 8310మంది ఇంటి స్థలాలు క్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేయగా 982 దరఖాస్తులు విచారణ పూర్తైందని, పెండింగ్ ఉన్న 7328 దరఖాస్తులు విచారణ ప్రక్రియ చేపట్టాలని ఆదేశించారు. దరఖాస్తు ల్లో ఎవరైనా డాక్యుమెంట్లు పోర్టల్‌లో అప్లోడ్ చేయకుంటే ప్రభుత్వం తిరిగి మొబైల్, మీ సేవా కేంద్రాల ద్వారా రిజిస్టర్ డాక్యుమెంట్స్ అప్లోడ్ చేయడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణకు రెవెన్యూ మున్సిపల్, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల ద్వారా 56 టీములు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. టీములు తక్షణమే గ్రామాలలో, మున్సిపాలిటీలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు విచారణ చేపట్టాలని ఆదేశించారు. విచారణకు వచ్చిన అధికారులకు ప్రజలు డాక్యుమెంట్లు అందచేయాలని అట్టి దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తారని ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు సంబంధిత డాక్యుమెంట్లను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. విచారణ ప్రక్రియ సజావుగా, సక్రమంగా నిష్పక్షపాతంగా పూర్తి చేసేందుకు సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీపీఓ నారాయణరావు, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వరరావు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్, పంచాయతీ రాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-గణపురం

డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం గణపురం మండలం బుర్రకాయలగూడెంలో జరుగుతున్న డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 22వ వార్డు, గణపురం మండలంలోని బుర్రకాయలగూడెం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో జరుగుతున్న సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు నోడల్ అధికారిగా ఆర్డీఓ మంగిలాల్‌ను నియమించామని తెలిపారు. మున్సిపల్, బుర్రకాయలగూడెంలో జరుగుతున్న సర్వే ప్రక్రియ కు రెండు టీములు ఏర్పాటు చేశామని, ప్రతి టీముకు ముగ్గురు సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. అవసరం మేరకు సర్వేకు అదనపు టీములు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ పద్ధతిన అమలు చేయనున్న కుటుంబానికి డిజిటల్ కార్డు సర్వే ప్రక్రియలో కుటుంబం సమగ్ర సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఒక్క కుటుంబం వివరాలు డిజిటల్ కార్డు సర్వేలో తప్పకుండానమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వేకు కావలసిన నోడల్ అధికారి బందాల పనితీరును పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఒక రాష్ట్రం ఒక కార్డు ద్వారా ప్రతి కుటుంబానికి రాష్ట్రంలో ఒక గుర్తింపు ఉంటుందని తెలిపారు. కుటుంబంలోని ఎక్కువ వయసు కలిగిన మహిళలు కుటుంబ పెద్దగా ఉంటారని అన్నారు. కుటుంబ వివరాలతో పాటు కొత్తగా కుటుంబంలోకి వచ్చిన వారు, జన్మించిన పిల్లల వివరాలను పొందుపరచడంతో పాటు చనిపోయిన, వివాహం చేసుకొని వెళ్లిన వారి వివరాలను తొలగించాలని అన్నారు. కుటుంబ సభ్యుల అనుమతితో గ్రూప్ పరిధి కుటుంబాల సంఖ్య ఆధారంగా ఫోటోలు తీయాలని అన్నారు. సర్వే బందాలు కుటుంబాలు సర్వే పూర్తి చేయుటకు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఐదు రోజుల్లో కుటుంబ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియకు ప్రజలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఆర్డీఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

నాట్య కిరణం అవార్డుకు అలకనంద ఎంపిక

నవతెలంగాణ-మల్హర్‌రావు



స్వర మధురిమ కల్చరల్ అకాడమీ ఖమ్మం సినీ విభావరి ఆధ్వర్యంలో జాతీయస్థాయి నృత్య ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన భరతనాట్య వర్ధమాన నృత్య కళాకారిణి బానోత్ అలకనంద రాథోడ్ పాల్గొని తన నృత్య ప్రదర్శనతో సినీ గాయకులను, కవులను ఆకట్టుకుంది. తన ప్రతిభతో నాట్య కిరణం అవార్డుకు ఎంపికవ్వడం పట్ల గ్రామస్తులు, బంధుమిత్రులు, తల్లీదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 6న ఆదివారం ఖమ్మం రామదాసు కళాక్షేత్రంలో అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్న తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇన్‌కమ్ టాక్స్ కమిషనర్ లావుడ్యా జీవన్ లాల్ చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నట్టు అలకనంద తల్లిదండ్రులు తెలిపారు.

సమాజానికి విలువైన వారు వయోవృద్ధులు



● భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

వయోవృద్ధులు సమాజానికి ఎంతో విలువైనవారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం ఐడీఓసీ ఆకార్యాలయంలో మహిళా, శిశు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వయోవృద్ధుల అనుభవాలు, విజ్ఞానం యువతకు మార్గనిర్దేశకమని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. నేటి సమాజంలో ఉన్నతులుగా ఎదిగిన తరువాత సంతానం తల్లిదండ్రుల ఆలనా, పాలనా విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వయోవృద్ధులను గౌరవించడం అందని బాధ్యత అని తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. వారికి అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా సంక్షేమశాఖ పనిచేస్తుందని తెలిపారు. ఇబ్బందులకు గురయ్యే వయోవృద్ధులు తనకు గానీ సంక్షేమ అధికారికి గానీ ఫిర్యాదు చేయాలని, లేదంటే టోల్ ఫ్రీ నంబర్ 14567కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... వయోవృద్ధుల అనుభవాలు నేటి తరాలకు స్ఫూర్తి దాయకమని అన్నారు. వారి సంక్షేమాన్ని విస్మరిస్తే తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా వయోవృద్ధులకు శుభాకాంక్షలు తెలిపారు. సంక్షేమశాఖ ద్వారా అమృత వర్షిణి వయోవృద్ధుల ఆశ్రమానికి టీవీని విరాళంగా అందచేశారు. అనంతరం వయోవృద్ధులను ఘనంగా సత్కరించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంక్షేమ అధికారి చిన్నయ్య, డిపిఓ నారాయణరావు, అమృత వర్షిణి వయోవద్ధుల ఆశ్రమ నిర్వాహకులు శ్యాం ప్రసాద్, వయోవద్ధుల సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

కుక్కల వృద్ధి నియంత్రణ శస్త్ర చికిత్స కేంద్రాన్ని సిద్ధం చేయాలి

ఈనెల 7 వరకు కుక్కల వృద్ధి నియంత్రణ శస్త్ర చికిత్సా కేంద్రాన్ని సిద్ధం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి భూపాలపల్లి జిల్లా కేంద్రం హనుమాన్‌నగర్ లో ఏర్పాటు చేయనున్న యానిమల్ బర్త్ కంట్రోల్ యూనిట్‌ను పరిశీలించారు. శస్త్ర చికిత్సలు అనంతరం కుక్కలు ఎలాంటి అనారోగ్యానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆపరేషన్ తదుపరి కుక్కలను విడిగా ఉంచడానికి ఐరన్ కేజ్ సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకటరాణి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



భూపాలపల్లి సమగ్ర అభివృద్ధికి కృషి

భూపాలపల్లి టౌన్ : భూపాలపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా సమగ్ర అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణంలోని కాకతీయ కాలనీ, ఎల్బీ నగర్, శాంతినగర్, హనుమాన్‌నగర్, జంగేడు రోడ్డు, బానోత్ వీధి వార్డులలో టి యుఎఫ్ ఐడిసి నిధులతో ఫేజ్-4 కింద సుమారు రూ.1కోటి76లక్షల తో అభివృద్ధి కార్యక్రమాలకు జెడ్పీ సీఈఓ, జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) విజయలక్ష్మితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూపాలపల్లి మున్సిపాలిటీ తో పాటు, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. సదరు గుత్తేదారు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, మున్సిపల్ ఏఈ మానస కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్ లు దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, శిరుప అనిల్, నాగవెల్లి సరళ రాజలింగమూర్తి, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, తోట రంజిత్, బట్టు కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక, మతోన్మాద విధానాలు తిప్పికొట్టాలి

● ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బంధు సాయిలు

నవతెలంగాణ-చిట్యాల



బీజేపీ మతోన్మాద, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలోని శాంతినగర్‌లో పార్టీ చిట్యాల మండల మూడవ మహాసభ నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చింతల రజనీకాంత్ జెండా ఆవిష్కరణ చేశారు. మహాసభలకు ముఖ్యఅతిథిగా బందు సాయిలు హాజరై మాట్లాడారు. దేశాభివృద్ధికి ప్రజా ప్రయోజనాలకు బీజేపీ విధానాలు తీరని నష్టం చేస్తుందని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులు, ఆదివాసులు కార్మికులు, పేద ప్రజలపై అమానుష దాడులు, దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రేరేపిస్తుందని ఆరోపించారు. మతోన్మాద బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు. బీజేపీ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. యూపీఏ-2 గవర్నమెంట్‌లో సీపీఐ(ఎం) కృషితో అటవీ హక్కుల చట్టం తీసుకువచ్చి అనేక కుటుంబాలకు పట్టాలు రావడానికి కారణమైందని గుర్తు చేశారు. ఉపాధి హామీ ద్వారా పల్లె నుంచి పట్టణానికి వలసలు వెళుతుండగా పని గ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేద ప్రజల ఆకలిని తీర్చిందని తెలిపారు. అటువంటి చట్టానికి బడ్జెట్లో బీజేపీ కోతలు విధిస్తూ పేదల కడుపు కొడుతుందని మండిపడ్డారు, ప్రభుత్వంలో ప్రభుత్వాధికారులలో జవాబుదారితనాన్ని పెంచడానికి అవినీతి అక్రమాలను జరగకుండా నిరోధించడానికి సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిన ఘనత సీపీఐ(ఎం)దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుంటే ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుర్రం దేవేందర్ మాట్లాడుతూ... ప్రజా వ్యతిరేక విధాలను అవలంభిస్తున్న ఏ పార్టీలనైనా బొంద పెట్టాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రజా పోరాటాలకు పార్టీ కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు ఆకుదారు రమేష్కలపన, భూక్య నవీను, భూక్య వినోద్, బాసాని, చింత నిప్పుల రాజమణి, కుమారు, రామచంద్రు,,, తదితరులు పాల్గొన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలం బుద్దారం గ్రామంలో శ్రీ పర్వతవర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించిన దుర్గామాత దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పద్మ దంపతులు గురువారం పాల్గొన్నారు. అనంతరం బుద్ధారం గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

● భూపాలపల్లి ప్రముఖ వైద్యులు ప్రధాన్



నవతెలంగాణ-భూపాలపల్లి

యోగా సాధనతో ప్రతి ఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ప్రముఖ వైద్యులు ప్రధాన్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని టీబీజీకేఎస్ కార్యాలయంలో శ్రీ పరివార్ యోగ గురువు యాసోజు మాధవచారి ఆధ్వర్యంలో 14 సంవత్సరాల లోపు బాల బాలికల కు వ్యక్తిత్వ, వికాస నైపుణ్యత పై జరుగుతున్న శిక్షణ తరగతులను పరిశీలించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రస్తుత జీవన విధానంలో ప్రతి ఒక్కరికి యోగా సాధన ముఖ్యమైనదని తెలిపారు. యోగా శారీరక ధృఢత్వాన్ని అందిస్తుందన్నారు. ఆందోళన, నిరాశ తదితర రుగ్మతలకు సహాయపడుతుందన్నారు. తమ లక్ష్యాలను చేరుకోవాలంటే బాల్యం నుండే యోగా అలవాటు చేసుకోవాలని సూచించారు. మాధవచారి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం బాల బాలికలకు రాగి జావాతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు తాటి వెంకన్న, బొడ్డు వంశీకృష్ణ, సామంతుల శ్యామ్, ఎర్రం సతీష్ కుమార్, వేషాల రవీందర్, శేఖర్, మండల రాంబాబు, రాము, దిలీప్ రెడ్డి, బాల సాధకులు పాల్గొన్నారు

రాజు బాగుంటే రాజ్యం బాగుంటుంది

● బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



రాజు బాగుంటే రాజ్యం బాగుంటుందని బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో జ్యోతి మాట్లాడుతూ... బుధవారం కొండా సురేఖ కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి మంత్రులు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని మండిపడ్డారు. కొండా సురేఖ ఇన్‌చార్జి మినిస్టర్‌గా మెదక్ వెళ్లి బీజేపీ ఎంపీ రఘునందన్‌రావును సన్మానించే క్రమంలో పూలదండను మెడలో వేస్తే దాన్ని సోషల్ మీడియా ద్వారా పలు రకాలుగా ట్రోల్ చేస్తే కేటీఆర్ చేశారని చిత్రీకరించారని అన్నారు. సమంత నాగచైతన్య విడిపోవడానికి కేటీఆర్ కారణమని చెప్పడం సిగ్గుచేటని అన్నారు. గతంలో బీఆర్ఎస్ లో కూడా ఎమ్మెల్యే చేసిన కొండ సురేఖ కేటీఆర్‌పై నిందలు వేయడం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వం ఏం చేయాలో తోచక పేద ప్రజల ఇళ్లపై పడి ఇండ్లను కూలుస్తూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతోందని ఆరోపించారు. రైతు భరోసా తులం బంగారం ఇస్తామంటూ మాయ మాటలు చెప్తూ పూట గడుపుతున్నారని విమర్శించారు. ఎస్ కన్వెన్షన్‌కు కాంగ్రెస్ పార్టీ అనుమతి ఇచ్చిందని, పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ రూ.16 వేల కోట్లతో మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును రూ.లక్ష50వేల కోట్లకు చేరేలా రాహుల్ గాంధీ చేస్తున్నారని ఆరోపించారు. అధికారం ఇస్తే ప్రజల మన్ననలను పొందేలా పరిపాలన చేయాలని, తెలియకుంటే తెలుసుకొని మసులు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ వెంకట్రాణి సిద్దు, కళ్లెపు రఘుపతిరావు, కౌన్సిలర్ మాడ హరీష్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ కరీం, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి

● కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ

నవతెలంగాణ-చిట్యాల



దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీకృష్ణ అన్నారు. బుధ వారం మండలంలో వివిధ గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నైన్ పాక,చిట్యాల (చింతళ్లపల్లి), తిర్మలాపూర్, చల్లగరిగె, జడల్ పేట, గోపాలపురం గ్రామాల్లో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాలను సందర్శించి దుర్గామాతను దర్శించుకుని శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మవారి అలంకరణకు 10 చీరల చొప్పున అందజేశారు. దుర్గామాత శరన్నవ రాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. అనంతరం శ్రీ రా మకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు కలిసి మధువంశీకృష్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ నరేందర్ స్వామి, నక్క భాస్కర్, కంచర్ల రమేష్, సుదగాని ప్రభాకర్, నూక వీరయ్య, నాపాక చైర్మన్ యాదండ్ల రాజయ్య, నక్క రవి, చిన్నాల శ్రీనివాస్, నూక రాజు, మహేష్, శివ, రమేష్, చిన్నాలసాయి, వెంకటేశ్వర్లు, సావటి రవి, గడిపెల్లి విజేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీలను అడ్డుకున్న అంబటిపల్లి గ్రామస్తులు

నవతెలంగాణ మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని పెద్దంపేట పంకెన క్వారీలలో నడుస్తున్న ఇసుక లారీలు అంబటిపల్లి గ్రామం మీదుగా వెళ్లడంతో మారుమూల ప్రాంత ప్రజలకు అత్యవసర, వాణిజ్య ప్రయాణాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అంబటిపల్లి గ్రామ ప్రజలకు దుమ్ముతో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. ఎటువంటి నీళ్ల కొట్టకుండా గ్రామస్తులను ఇబ్బంది పెడుతూ పంటలకు వెళ్లే దారిలో లారీలు ఇష్టానుసారంగా వెళ్లడం వల్ల రైతులు, గ్రామస్తులు ప్రమాదాల బారిన పడుతున్నారు. మూలమలుపుల వద్ద కూడా లోడింగ్ కు వెళ్లే లారీలు, లోడింగ్ చేసుకున్న లారీలు రెండు ఒకేసారి వెళ్లడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా క్వారీ యజమాన్యం పట్టించుకోవట్లేదు. దీంతో విసిగివేసారిన గ్రామ ప్రజలు గురువారం ఇసుక లారీలు అడ్డుకుని ధర్నా చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ ఆదేశాల మేరకు సూపర్వైజర్ వచ్చి ఎలాంటి దుమ్ముదులు లేకుండా నీళ్ల కొట్టిస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ధర్నా విరమించారు. దీంతో లారీలు యధావిదంగా నడిచాయి.

కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని వల్లెంకుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మహిళా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మహిళా సంక్షేమ పథకాలు అందరికీ చేరువలో ఉన్నందున మహిళలందరూ పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల పోసక్క, రజిత, రమాదేవి, మంజుల, వేల్పుల కమల, రాజమ్మ, లక్ష్మన్, తిరుపతి, బాలయ్య సమ్మిరెడ్డి, సాగర్ పాల్గొన్నారు.

తీజ్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రేగొండ



కొత్తపల్లి గోరి మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గురువారం లంబాడీల తీజ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని మాట్లాడారు. యువతులు నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో గోధుమ విత్తనాలను పెంచి తీజ్ ఉత్సవాలను జరుపుకుంటారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే తో లంబాడీ యువతులు, మహిళలు ఫోటోలు దిగి, పాటలకు నృత్యాలు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ గూటోజు కిష్టయ్య, మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకటేష్, మాజీ ఎంపీటీసీ చిగురు మామిడి కుమారస్వామి, నాయకులు, పత్తి ప్రభాకర్, ఓం ప్రకాష్, మటిక సంతోష్, మేకల బిక్షపతి, పాత పెల్లి సంతోష్, వైనాల ప్రభాకర్, అంబాల చందు, పత్తి తిరుపతి, , బ్రహ్మం, అమ్ముల సదయ్య, రాజయ్య, వెంకట్రావు, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో బావిలో పడి రైతు మృతి

నవతెలంగాణ-టేకుమట్ల

ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్‌తో బావిలో పడి రైతు మృతిచెందిన సంఘటన మండల పరిధి ద్వారక పేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... ద్వారకపేటకు చెందిన తిప్పిరెడ్డి భూమిరెడ్డి(41) తన వ్యవసాయ భూమి వద్ద మిరప తోటకు నీళ్ల పెట్టేందుకు వెళ్లాడు. వ్యసాయ బావి వద్ద కరెంటు మోటార్ స్టార్ట్ చేయగా నీళ్ల పోయలేదు. దీంతో కరెంటు మోటార్‌ని చైన్ బ్లాక్‌తో బావిలో నుండి బయట కు తీసేందుకు ప్రయత్నించాడు. చైన్ బ్లాక్ కరెంటు తీగ తగిలి భూమి రెడ్డి విద్యుద్ఘాతానికి గురై బావిలో పడి నీటిలో మునిగిమృతిచెందాడు. అక్కడనే ఉన్న అతని భార్య దేవకి గమనించి బంధువులను తీసుకొని వచ్చి మోటార్స్ సహాయంతో బావిలో నీళ్ల తీసేసి భూమి రెడ్డి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి దేవకి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై తెలిపారు.



సర్వేలో అన్నీ వివరాలు నమోదు కావాలి

● జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

నవతెలంగాణ-జనగామ

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలను అందించే విధంగా ప్రభుత్వం జారీ చేయనున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం జరుగుతున్న సర్వే పూర్తి స్థాయిలో పక్కాగా అన్ని వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎంపిక చేసిన కుటుంబాలలో ఈరోజు నుండి 7 వ తేదీ వరకు జరిగే డిజిటల్ కార్డు జారీ ప్రక్రియ కి సంబందించిన సర్వే ను గురు వారం జనగాం మున్సిపాలిటీ పరిధిలో ని 24 వ వార్డు లో , అలాగే స్టేషన్ ఘనపూర్ మండలం కి సంబందించి కన్నాయిపల్లి లో కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే చేస్తున్న అధికారులతో మాట్లాడుతూ... కుటుంబంలో ఉన్న వ్యక్తుల పేరు, జెండర్, పుట్టిన తేదీ, వయసు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఆధార్ నంబర్, అడ్రస్ తదితర వివరాలన్నీ పక్కాగా నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు కనీసం 50 కుటుంబాలలో సర్వే అయ్యేలా చూడాలన్నారు. అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ జనగాం మండలం లోని పెద్దతండా(వై) లో జరుగుతున్న సర్వే ని, పాలకుర్తి మండలం రాఘవాపురం లో సర్వే తీరును అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పరిశీలించి, సర్వే చేస్తున్న బృందాల వారికి తగు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సంబంధిత తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాల పరిశీలన పక్కాగా చేపట్టాలి

డీఎస్సీ-2024లో అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ పక్కాగా, వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలన కార్యక్రమం స్థానిక జిల్లా కేంద్రంలోని ప్రిస్టన్ హై స్కూల్ ల్లో జరుగుతుండగా గురువారం కలెక్టర్ స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఏర్పాట్లను విద్యాశాఖ అధికారి ని అడిగి తెలుసుకున్నారు. గురువారం మొత్తం 514 మంది అభ్యర్థులకు గాను 422 మంది అభ్యర్థుల ధ్రువ పత్రాల పరిశీలన పూర్తి అయ్యిందని, మిగతా వారు రేపు హాజరు కావచ్చని డీఈవో ఈ సందర్భంగా తెలిపారు. కలెక్టర్ వెంట ఉమ్మడి వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాల పరిశీలకులు విజయలక్ష్మి, అధికారులు శ్రీధర్, రామరాజు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



టీపీసీసీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపా రెడ్డి ఆదేశాలతో తెలంగాణ మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్క లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ దిష్టి బొమ్మను గురువారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో పార్టీ మహిళా విభాగం కార్యకర్తలు దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర మాట్లాడుతూ మహిళలపై అను చిత వ్యాఖ్యలు చేస్తే సాహించేదిలేదని కేటీఆర్ ను హెచ్చరించారు. ఉచిత బస్సు ప్రయాణం పై మహిళలను బస్సులో బ్రేక్ డాన్స్ చేసుకోమని హేళనగా మాట్లాడిన సంగతి గుర్తు చేశారు. ఇంకా అదే పద్ధతిలో మాట్లాడితే దిష్టిబొమ్మ దహనంతో పాటు మహిళలంతా కేటీఆర్ ను చెప్పులతో కొట్టే సందర్భం వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పెన్నింటి కావ్య శ్రీ, పట్టణ మహిళా కాంగ్రెస్ విభాగం అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, జనగామ మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని జయ, మైనార్టీ మహిళా అధ్యక్షురాలు మున్నీ బేగం, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఈఈకి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

బొమ్మకూరు రిజర్వాయర్ నుండి గ్రామానికి సాగునీటి విడుదల చేయాలని కోరుతూ దేవాదుల ఈఈ కి గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేశారు. నీటిని విడుదల చేయడం వల్ల అడవి కేశపురం, తమ్మడపల్లి, గోపిరాజుపల్లి రైతులకు సాగునీరు అంది పంటలు పండుతుంది అన్నారు. దీంతో స్పందించిన అధికారి ఇటీవల డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపా రెడ్డి కోరిక మేరకునీటిని విడుదల చేశామని, ఒకటి రెండు రోజుల్లో కాలువల ద్వారా గ్రామానికి సాగునీరు అందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివరాత్రి కుమార్, ఎండి సర్దార్, సూదగాని బిక్షపతి, దూడల తిరుపతి, బండి రాజు, కొడారి మల్లయ్య, కడారి ఆంజనేయులు, రాగుల రాములు, గడ్డం ప్రభాకర్, కొడారి రాములు, గంగరబోయిన మల్లేశం, మచ్చ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లా పరామర్శ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు దూడల కనకయ్య గౌడ్ తల్లి నర్సమ్మకు కాలు ప్యాచర్ కావడంతో నీలిమ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించారు. నియోజకవర్గం ప్రజలకు నీలిమ ఆసుపత్రిలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందని తెలియజేశారు.

అనారోగ్యంతో కట్టర్ మృతి

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండల కేంద్రానికి చెందిన జాగిల్లాపురం రమేష్ విద్యుత్ శాఖ లో కట్టర్ గా పనిచేసే వారు 2020 జూన్ 6 వ తేదీ న ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురికావడంతో మేడ నరాలు చసుపడి పోయి కాళ్లు, చేతులు పనిచేయకూడా మంచాని పడ్డారు. అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తుదిశ్వాస విడిచారు. విద్యుత్ శాఖ లో విధులు నిర్వహిస్తున్న క్రమంలో మండలం లోని కోత్తపల్లి గ్రామంలో ట్రాన్స్ఫార్మర్స్ కాలిపోయింది. కొత్త మార్చుతున్న సమయంలో విద్యుత్ శాఖ షాక్ గురై న్నాడు .దీంతో స్థానిక సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం యశోద ఆసుపత్రికి సికింద్రాబాద్ తరలించారు. విద్యుత్ శాఖ నుండి ఐదు లక్షల రూపాయల క్రెడిట్ కార్డు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన కేసు కోర్టు లో ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

బచ్చన్నపేట ఎస్సైగా .ఎస్.కె హమీద్

నూతన ఎస్సైని సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట నూతన ఎస్సైగా ఎస్.కె హమీద్ బాధ్య తలు చేపట్టారు. గతం లో ఇక్కడ పనిచేసిన సతీష్ కుమార్ బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఆయన బాధ్యతలు చేపట్టిన అనంతరం మాట్లాడుతూ మండల ప్రజలు పోలీస్ స్టేషన్కు వస్తే నేరుగా నన్ను కలవాలని తెలిపారు.

మండలం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.కె హమీద్ ను మండల కేంద్రానికి చెందిన పలు పార్టీల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ పార్టీ నుండి జిల్లా సందీప్ ,షబ్బీర్ ,జావిద్ , జంగిటి సిద్దులు, యాకం రెడ్డి ,సందీప్ గౌడ్, కొండా హరికష్ణ మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మహాత్మ చారి మరియు ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, మరియు స్టేట్ కిసాన్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, బిసి సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, నియోజకవర్గ కిసాన్ కో ఆర్డినేటర్ జంగిటీ నరేష్ బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు మహాత్మ చారి, మాజీ ఎంపీటీసీ పుష్ప, బాలకిషన్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కరెంటు కష్టాలు తీర్చాలంటూ రోడ్డెక్కిన గ్రామస్తులు

పాంనూర్ గ్రామంలో రహదారిపై బైఠాయించి ఆందోళన

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్



కరెంటు కష్టాలు తీర్చాలంటూ గ్రామస్థులు రోడ్డెక్కిన ఘటన మండలంలోని పాంనూర్ గ్రామంలో గురువారం జరిగింది. విద్యుత్తు సరిగ్గా రావడం లేదంటూ బస్టాండు వద్ద రహదారిపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ సుమారు ఆరు నెలలుగా విద్యుత్తు సమస్యతో బాధపడుతున్నామని, పలుమార్లు విద్యుత్తు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. గతంలో శివునిపల్లి సబ్ స్టేషన్ నుండి విద్యుత్తు సరఫరా వచ్చినపుడు ఎలాంటి ఇబ్బందులూ లేవని, ప్రస్తుతం ఉప్పుగల్లు సబ్‌స్టేషన్ నుండి సరఫరా వస్తుందని, గత ఆరు నెలలుగా విద్యుత్తు సరిగా అందడంలేదన్నారు. గతంలో మాదిరి శివునిపల్లి సబ్ స్టేషన్ నుండి విద్యుత్తు సరఫరా అందించాలని, ఎమ్మెల్యే కడియం స్పందించి సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలోఒగ్గు రాజు, అన్వర్, పొన్న బీరయ్య, పొగాకు కుమారస్వామి, రాజు, రంజిత్, శివారెడ్డి, భీమయ్య, మోడెం శంకర్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలం తమ్మడపల్లిలో సీపీఎంపార్టీ 15వ గ్రామ శాఖ మహాసభ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన 15వమహాసభకు గోలకొండ బాబు అధ్యక్షతన జిల్లా కార్యదర్శి మోకుకనకా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీలు అమలు చేయడం లేదని పేద ప్రజలను దోచి బడ కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అప్పజెప్తున్నాడని ప్రజల మీద ధరలు భారాలు వేస్తున్నాడని దీనికి వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు నిర్వహించాలని అన్నారు. అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలు గడుస్తున్న రేవంత్ రెడ్డి ఆర్ గ్యారంటీలను అమలు చేయడంలో విఫలమయ్యాడని అన్నారు. ఇప్పటివరకు రైతు రుణమాఫీ పూర్తిగా చేయలేదని రైతు రుణమాఫీ చేసే దాంట్లో అనేక కొర్రీలు పెడుతున్నాడని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని అన్నారు. లేనియెడల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు భవిష్యత్తులో సిపిఎం పార్టీ పోరాటాలు ఉధతం చేస్తామని అన్నారు.



ఈ సందర్భంగా తమ్మడపల్లి గ్రామ నూతన శాఖ కార్యదర్శిగా కామ్రేడ్ గోలకొండ రాజయ్యను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్,, మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య రామగళ్ళ అశోక్ ,గ్రామ నాయకులు జేర్రి పోతుల రవి, గోలకొండ బాబు, కుడుదులసిద్దయ్య, గోలకొండ రాజయ్య, మానుపాటి రమేష్, అమర రాజయ్య, మానుపాటి నరసింహులు, అబ్బసాని మల్లయ్య, సుంచు కిష్టయ్య, బూరెల దుర్గమ్మ, బెల్లంకొండ శ్వేత, పయ్యావుల శ్రీలత, కడప లక్ష్మీ ,జేరిపోతుల ఇంద్ర, బైరగోని జయమ్మ, దొమ్మాట శ్రీలత, బాదం రేణుక, మోత్కూరు ఎల్లమ్మ ,బాదం ఎల్లమ్మ ,అమర పద్మ పాల్గొన్నారు.



ప్రజల క్షేమానికే చండీ హోమం

ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం ప్రజల క్షేమానికే చండీ హెూమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం నియోజకవర్గ కేంద్రం పాలకుర్తి లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన చండీ హెూమం కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి దంపతులు పాల్గొన్నారు. చండీ హెూమం కార్యక్రమంలో గణపతి పూజ, పూర్వ వచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లో ప్రజలు సుభిక్షంగా ఉండాలని, పంటలతో ఆర్థిక అభివద్ధిని సాధించాలని కోరుతూ చండీ హెూమాన్ని ప్రారంభించామని తెలిపారు. చండీ హెూమంలో శుక్రవారం చండీ పారాయణం, శనివారం చండీ హెూమం కార్యక్రమాలను వేద బ్రాహ్మణోత్తములచే నిర్వహిస్తున్నామని తెలిపారు. చండీ హెూమం అనంతరం ఈనెల 7న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పునర్ ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని చండీహెూమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, మాజీ సర్పంచుల వీరమనేని యాకాంతరావు, పోగు శ్రీనివాస్, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి బైరు భార్గవ్, నాయకులు పెనుగొండ రమేష్, లావుడియా భాస్కర్ నాయక్, బైకానీ ఐలేష్, కమ్మగాని నాగన్న, బొమ్మగాని భాస్కర్ గౌడ్, జలగం కుమార్, మొలుగురి యాకయ్య గౌడ్, హరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలో రైతాంగ సాయుధ పోరాటం మహోన్నతమైనది

జీడి సోమనరసయ్య స్తూపానికి నివాళులర్పించిన సీపీఎం, కుటుంబ సభ్యులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

చరిత్రలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మహెూత్తరమైనదని, రైతాంగ సయుద పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమసత్యం అన్నారు. గురువారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ జీడి సోమ నరసయ్య గారి స్తూపం వద్ద సిపిఎం మరియు వారి కుటుంబ సభ్యులతో కలిసి సిపిఎం జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమయంలో ఆంధ్ర మహాసభకు నాయకత్వం వహించి చాకలి ఐలమ్మ లాంటి ఎందరో పోరాట యోధులతో జీడి సోమనర్సయ్య కలిసి పని చేశారని తెలిపారు. పాలకుర్తి ప్రాంతంలో సిపిఎం పార్టీ బలోపేతానికి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించేవారని వారు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశంలో చేర్చి నేటి సమాజానికి గుర్తు ఉండే విధంగా కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి మహెూత్తర మైన గుర్తింపు వుందన్నారు. బిజెపి చరిత్రను వక్రీకరించి ముస్లింల, హిందువుల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరిస్తుందని దుయ్యబట్టారు. పాలకుర్తి ప్రాంతానికి విప్లవ పోరాట పటిమ ఉందన్నారు. ఎందరో వీరులకు పురుడు పోసిన గడ్డ పాలకుర్తి ప్రాంతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాసంపల్లి నాగయ్య, చిట్యాల సంధ్యారాణి, వారి కుటుంబ సభ్యులు జీడి రవి, జీడి సోమేశ్వర్, జీడి హరీష్, కట్ట నరసింహులు, షేరు అశోక్, ముద్రబోయిన సంతోష్, జీడి లక్ష్మి, జీడి ఉమా, కట్ట రాజమ్మ షేర్ ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు



ఆధార్‌తో సంబంధం లేకుండానే కుటుంబ సర్వే

డిజిటల్ సర్వేను పరిశీలించిన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి



ఆధార్‌తో సంబంధం లేకుండానే ఇంటింటా కుటుంబ సర్వేను ప్రారంభించామని జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తెలిపారు. డిజిటల్ సర్వేలో మండలం లో ని రాఘవాపురం, చీమల బావి తండాలను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు గ్రామాలుగా ఎంపిక చేయడంతో గురువారం స్టేషన్ ఘన్పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న ఆయాగ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు డిజిటల్ సర్వేను ప్రారంభించారు. పైలెట్ ప్రాజెక్టు లో డిజిటల్ సర్వేను అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సందర్శించి పరిశీలించారు. కుటుంబాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ మాట్లాడుతూ డిజిటల్ సర్వేలో ఇంటింటా సమాచారాన్ని సేకరించి ప్రతి కుటుంబానికి ఐడి కార్డు ఇవ్వాలనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టులో జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో ఆరు గ్రామపంచాయతీలను ఎంపిక చేసిందని తెలిపారు. పాలకుర్తి మండలంలో రాఘవాపురం, చీమలబావితండాలను ఎంపిక చేసిందన్నారు. చిన్న గ్రామాల్లో డిజిటల్ సర్వే ఆధారంగా వచ్చే పూర్తిస్థాయి సమాచారంతో తెలంగాణలో డిజిటల్ సర్వే ను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు. సర్వేలో వచ్చిన సమాచారంతో ప్రతి కుటుంబానికి డిజిటల్ కార్డుతో ఐడి నెంబర్ ఇచ్చేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. కుటుంబ సర్వే అనంతరం కుటుంబ పెద్దగా మహిళనే ఉంటుందని ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. ఉమ్మడి కుటుంబంగా ఒకే ఐడి ఇవ్వమని కోరిన డిజిటల్ సర్వేను అలానే నిర్వహిస్తామన్నారు. పైలెట్ ప్రాజెక్టుల సర్వే ఆధారంగానే జిల్లాలో కుటుంబాలను సర్వే చేసేందుకు డిజిటల్ సర్వేను చేపడతామని తెలిపారు. ప్రతి కుటుంబానికి రాష్ట్రవ్యాప్తంగా ఒకే ఐడి ఉంటుందని తెలిపారు. గ్రామాల్లో నివసించిన, పట్టణాల్లో నివసించిన ఒకేఐడి వర్తిస్తుందని వివరించారు. పాలకుర్తి మండలంలోని రాఘవాపురం, చీమల బావి తండాలను పైలట్ ప్రాజెక్టు గ్రామాలుగా గుర్తించి ఒక్కోగ్రామానికి సర్వే కోసం రెండు టీములను ఏర్పాటు చేశామని తెలిపారు. రాఘవాపురం గ్రామంలో 1082 కుటుంబాలకు 78 కుటుంబాలను సర్వే చేశామని, చీమల బావి తండాలో 158 కుటుంబాలకు 62 కుటుంబాలను సర్వే చేశామని తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు తెలిపారు. రెండు రోజుల్లో సర్వే పూర్తి చేసి కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని అన్నారు. డిజిటల్ సర్వే కార్యక్రమంలో దేవరుప్పుల, కొడకండ్ల ఎంపీడీవోలు లక్ష్మీనారాయణ, నాగ శేషాద్రి సూరి, ఎంపీఓలు రవీందర్, ఇందిర, పాలకుర్తి ఆర్ఐ రాకేష్, పంచాయతీ కార్యదర్శులు ప్రియాంక, వేణుమాధవ్, యుగంధర్, చంద్రశేఖర్, మహేందర్, వెంకట్, రమేష్, మహేందర్ లతోపాటు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐద్వా జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు

నవతెలంగాణ-జనగామ

ఈనెల 7వ తేదీన జనగామ పట్టణంలో నిర్వహించుఅఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా మహాసభను జయప్రదం చేయండి అని ఆ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇర్రి అహల్య, ఎండి షబానాలు పిలుపునిచ్చారు. గురువారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ పట్టణంలోని ఐద్వ కార్యాలయంలో మహిళా సంఘం జనగామ పట్టణ అధ్యక్షులు బండా రమాదేవి అధ్యక్షతన జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇర్రి అహల్య, ఎండి షబానాలు పాల్గొని మాట్లాడుతూ జనగామ ఐద్వా జిల్లా మహాసభలు జనగామ పట్టణంలో విజయ ఫంక్షన్ హాల్ లో ఈనెల 7వ తేదీన సోమవారం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభకు అఖిలభారత ప్రజాతంత్రం మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు అరుణ జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆశాలతలు హాజరవుతారన్నారు. ఈ మహాసభలలో గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు మూడు సంవత్సరాల కాలంలో ఐద్వా చేసిన పోరాట కార్యక్రమాలు చర్చించుకుని భవిష్యత్ కర్తవ్యాల్ని నిర్ణయించుకుని ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని మహిళా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. స్త్రీల హక్కుల కోసం ఐద్వా దేశంలో, రాష్ట్రంలో నిర్విరామ కృ చేస్తుందన్నారు. అనేక పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులు ఐపిసి 498 ఏ సెక్షన్, ఆస్తి హక్కు, జాతీయ, రాష్ట్ర మహిళా కమీషన్లు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, సమాన పనికి సమాన వేతన చట్టం, గహహింస వ్యతిరేక, నిర్భయ చట్టాలు సాధించుకున్నామన్నారు. అలాగే పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం, భ్రూణహత్యల నిరోధక చట్టం, సాధించుకోవడం జరిగింది అని తెలిపారు. మహిళల అనుచవేతకు వ్యతిరేకంగా హక్కుల కోసం భ్రూణహత్యలకు వ్యతిరేకంగా అత్యాచారాలకు హత్యలకు వ్యతిరేకంగా స్వేచ్ఛ సమానత్వం కోసం గలమెత్తి మహిళా సమస్యలపై జిల్లాలో బలమైన మహిళా ఉద్యమాన్ని నిర్మించుకోవడం ఎంతైనా అవసరమన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు హత్యలు, దాడులు, దౌర్జన్యాలు చర్చించి మహిళల రక్షణ కొరకు మహిళా ఉద్యమాన్ని నిర్మించుకోవడం ఈ మహాసభల ఉద్దేశం అని అన్నారు. జనగామ పట్టణ అన్ని రంగాల ప్రజలు ఈ మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పందిళ్ళ కళ్యాణి, మోకు భవాని, కొండ వరలక్ష్మి, చింతల శ్రీలత, దేవమ్మ తదితరులు పాల్గొన్నారు.



జీపీ కార్మికుల కన్నీటి వెతలు

ఆరు నెలలుగా అందని వేతనాలు

పండుగ రోజుల్లో పస్తులు ఉండాల్సి వస్తుందని కార్మికుల ఆందోళన

నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని గ్రామపంచాయతీ సిబ్బంది, కార్మికులు వేతనాల్లేక కన్నీరు మున్నీరు అవుతున్నారు. పేద కుటుంబాలకు చెందిన గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు, సిబ్బందికి గత ఆరు నెలలుగా వేతనాలు అందడం లేదు. రెక్కాడితే కాని డొక్కాడని పరిస్థితిలో ఉన్న కార్మికులు నెల నెల వేతనాలు అందితే తప్ప పూట గడవని పరిస్థితి ఉంది. జిల్లాలో మొత్తం 281 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఈ గ్రామపంచాయతీలో 129 మంది మల్టీపర్పస్ కార్మికులు నిత్యం పనిచేస్తూ ఉంటారు. వీరితోపాటు 50 మందికిపైగా స్థానిక పరిస్థితులకు అవసరాన్ని బట్టి సిబ్బందిని నియమించుకున్నారు.వీరిలో నాలుగు నెలల నుంచి ఏడు నెలల వరకు వేతనాలు అందని కార్మికులు ఉన్నారు.

నెల నెల డబ్బులు అందితే తప్ప కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని గ్రామపంచాయతీ కుటుంబాలు ఉన్నాయి. గత ఏడు నెలలుగా వడ్డీలకు అప్పులు తెచ్చి వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్న కార్మిక కుటుంబాలు ఉన్నాయి. ఎప్పుడు ఎప్పుడు వస్తాయి తమ అవస్థలు ఎప్పుడు తీరుతాయని కార్మికులు ఎదురుచూస్తున్నారు. ఇగొచ్చే అగు వచ్చే అంటూ అధికారులు చెబుతున్న దాటవేత మాటలతో జీపి కార్మికులు విస్కీ వేజారి పోయారు. అప్పులు కుప్పలుగా పెరిగి వడ్డీలు కట్టలేని దీనస్థితిలో ఉన్నామని ఆవేదన ఆందోళన చెందుతున్నారు.

రూ. 1 కోటి 21 లక్షల,70 వేలు కార్మికులకు అందాల్సినవి

జిల్లాలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఇప్పటివరకు రూ. 1 కోటి 21, లక్షల 70 వేల 699 డబ్బులు అందవలసి ఉంది. వీటిలో కొన్ని గ్రామపంచాయతీ పరిధిలో నీ సిబ్బందికి మూడు నుండి ఏడు నెలల వరకు వేతనాల బకాయిలు ఉన్నాయి.

పండుగ రోజుల్లో పస్తులు ఉండాల్సి వస్తుందని కార్మికుల ఆందోళన.

తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రజలు నిర్వహించే బతుకమ్మ, దసరా పండుగలలో వేతనాలు అందక పస్తులు ఉండే పరిస్థితి వస్తుందేమోనని కార్మికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే మూడు నుండి ఏడు నెలల వరకు వేతనాలు అందక కార్మికుల అవస్థలు పడుతున్నారు. ఈరోజు కా రోజు పూట గడవడం కష్టంగా భావిస్తున్న కార్మికులకు బతుకమ్మ దసరా పండుగలు మూలిగే నక్కపై తాటి పండు పడ్డట్లుగా భావిస్తున్నారు.

కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉంది : జీడి వెంకటయ్య - పల్లగుట్ట జీపీ కార్మికుడు



గత మూడు నెలలుగా డబ్బులు రాక కుటుంబం గడవడం ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం ఇచ్చే చాలీచాలని డబ్బులు కూడా సక్రమంగా అందడం లేదు. నిత్యవసర, అత్యవసర అవసరాలు తీర్చుకోలేకపోతున్నాం. అప్పులు తెచ్చి కుటుంబాన్ని గట్టెక్కిస్తున్నాను. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితి నెలకొంది. అధికారులను అడిగితే ఇప్పుడొచ్చే అప్పుడు వచ్చే అని చెబుతున్నారు. కానీ నేటికీ అందలేదు. దసరా బతుకమ్మ పండుగ వరకైనా వస్తే బాగుండు.

వేతనాలు వెంటనే చెల్లించాలి : చుంచు విజయేందర్ - సిఐటియు జిల్లా కార్యదర్శి



జీపీ కార్మికులకు గత మూడు నుంచి ఏడు నెలలుగా వేతనాలు అందడం లేదు. దీంతో కార్మికులు కుటుంబం గడపలేక అవస్థలు పడుతున్నారు. నిత్యం పారిశుధ్య పనులు తోపాటు అత్యవసర సేవలు అందించే కార్మికులకు ప్రభుత్వం వేతనాలు అందించకపోవడం సిగ్గుచేటు. ప్రభుతవం జీపీ కార్మికులందరికీ వెంటనే వేతనాలు చెల్లించాలి.

SUMMONS TO THE DEFENDANT

IN THE COURT OF THE PRINICPAL JUNIOR CIVIL JUDGE AT JANGAON

O.S.NO. 169 OF 2023

Between:

Manchala Ramulu ...Plaintiff

AND

Samboju Sandhya ...Defendant

To,

Defendant :- Samboju Sandhya,W/o. Late Yadagiri, Age:33 years, Occ: House wife, R/o. HNo.1-10-142/2, Grain Market Road of Jangaon town and Jangaon District.

NOTICE

Please take notice that the above named plaintiff is filed a suit for Suit for permanent injunction against you before the above said Hon'ble court. The summons issued to you by the court was returned un-served on several occasions. The plaintiff is un ware of your whereabouts. Thus you are hereby required to attend the above said Hon'ble court **On:-16-10-2024, at 10-30 A.M** either personally or through duly authorized agent to answer the said suit. If you are fail to attend the court. In the above said date, the matter will be decided is your absence.

// BY ORDER OF THE COURT //

BITLA VENKAT NARSAIAH,
B. VINOD KUMAR
M.SAMPATH
ADVOCATES - JANGAON
CELL NO.9885314322.

2017 నుండి పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే సమ్మె చేస్తాం

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో 2017 నుండి పెండింగ్ ఐకేపీ వీఓఏల వేతనాలు చెల్లించకుంటే నిరవధిక సమ్మెకు దిగుతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అధికారులను హెచ్చరించారు. గురువారం ఐకేపీ వీఓఏ ఉద్యోగుల సంఘం(సీఐటీయూ) ఆధ్వర్యంలో బయ్యారం మండల వీఓఏలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ హాజరై మాట్లాడుతూ బయ్యారం మండలంలో పనిచేస్తున్న 17 మంది ఐకేపీ వీఓఏలకు 2017 నుండి పెండింగ్ వేతనాలు ఒక్కొక్కరికి రూ.20వేల నుండి రూ.45 వేల వరకు ఉన్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50 మంది వీఓఏలు పెండింగ్ వేతనాల సమస్యతో బాధపడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివోఏలందరికీ జూన్, జూలై, ఆగస్టు, సెప్టెంబర్ 4 నెలల వేతనాలు అందక పండగ పూట పస్తులు ఉండాల్సిన దుస్థితి నెలకొందని వాపోయారు. తక్షణమే 4 నెలల వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్డీఏ కార్యాలయంలో ఏపీడికి వినతి పత్రం అందజేశారు. ఏపీడీ స్పందించి ఫైనాన్స్ సెక్షన్ బాధ్యులను పిలిచి చర్చించారు. 10 రోజుల్లో సమస్య పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. జూన్ నుండి వేతనాలకు సంబంధించి సెర్ప్‌కు పంపామని, త్వరలోనే వివో అకౌంట్స్‌లో జమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు నీలం కృష్ణవేణి, బయ్యారం మండలం అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల వసంత, గొగ్గెల కష్ణకుమారి, నాయకులు జక్కుల శ్రీను, అశ్విని, లలిత, పద్మ సునిత, సైదాబీ, హీరామణి, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు

సీఐటీయూ జెండావిష్కరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రపంచ కార్మిక సంఘాల సమైక్య వ్యవస్థాప దినోత్సవ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట్ల నాగన్న సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. గురువారం మానుకోట వ్యవసాయ మార్కెట్‌లో జరిగిన కార్యక్రమంలో జండావిష్కరణ చేసి ఆయన మాట్లాడారు అంతర్జాతీయ కార్మిక ఐక్యతను చాటాలని అన్నారు. ఇతర దేశాలపై యుద్ధాలు వద్దని పిలుపునిచ్చారు. కార్మిక వర్గానికి గౌరవప్రదమైన పని, మెరుగైన జీవన విధానం కోసం, శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడుదామని అన్నారు. ప్రపంచీకరణ విధానాలను మోడీ ప్రభుత్వం ఆధిపత్య ధోరణిని ప్రతిఘటించాలని అన్నారు. కార్మిక చట్టాల సవరణ ఉప సవరించుకోవాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, పని భద్రత కల్పిస్తూ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బానోతు రవి, హేమనాయక్, మహేష్, లాలు, చారి, వీరస్వామి, రాజు మోహన్, విజయ్, వినయ్, రాజేష్, రమేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రామీణ సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలో 9వవార్డు శనిగపురంలో ఎమ్మెల్సీ నిధులు రూ.10లక్షలతో నిర్మించిన సైడ్ డ్రైన్‌కు రూ.5లక్షలతో నిర్మించిన బతుకమ్మ మెట్లను ఎమ్మెల్సీ ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్, ఎడ్ల వేణు మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ - కురవి

మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య కోరారు. గురువారం స్థానిక ఎంపీడఓ కోట వీరబాబుకు వినతి పత్రం అందజేఇస వారు మాట్లాడారు. కురవి మండల కేంద్రంలో గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో కాంట్రాక్టర్ అవినీతికి పాల్పడి నాసిరకంగా నిర్మించారని ఆరోపించారు. కనీస సౌకర్యాలు రోడ్లు, కాలువలు, కరెంటు, ఇంటి నెంబర్లు అందించలేదని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివసిస్తున్న 30 కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇండ్లు ఊటపట్టి కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని తె లిపారు. తక్షణమే ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి స్పందించి వారి స మస్యలను పరిష్కరించాలని కోరారు. నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే కలెక్టర్ కార్యాలయంను ముట్ట డిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బత్తిని వీరభద్రం, బాబు, వీరన్న, నరేష్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కొమరయ్య పోరాట పటిమను తెలిపేందుకే చలనచిత్రం

నవతెలంగాణ-గార్ల

భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం ప్రాణాన్ని త్యాగం చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమర వీరుడు దొడ్డి కొమరయ్య పోరాట చరిత్రను భావితరాలకు అందించేందుకు సినిమా గా నిర్మిస్తున్నామని అన్ని వర్గాల ప్రజలు సహకరించి సినిమా నిర్మాణంకు తోడ్పడాలని చిత్ర దర్శకుడు ఎం సేనాపతి కోరారు. స్థానిక న్యాయవాద కార్యాలయంలో విశ్వ జంపాల అధ్యక్షతన గురువారం దొడ్డి కొమరయ్య చిత్ర పరిచయ సభలో ఆయన మాట్లాడారు. కొమరయ్య మరణంతో 3 వేల గ్రామాలను విముక్తి చేసి, 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంపకానికి కారణమయ్యారన్నారు. గ్రామాల్లో మతసామరస్యాన్ని నెలకొల్పిన మహావీరుడు దొడ్డి కొమురయ్య అని కీర్తించారు. ఎన్ని అడ్డంకులు కష్టాలు, నష్టాలు వచ్చినా ఈ సినిమా నిర్మాణాన్ని పూర్తి చేయడానికి బహుజనులందరు సహకరించాలని కోరారు. ఈ సభలో సీపీఐ(ఎం) సీపీఐ, బీఆర్ఎస్ నాయకులు కందునూరి శ్రీనివాస్, జె వెంకన్న, పానుగంటి రాధకృష్ణ, నాయకులు రామచంద్రు, నాగేశ్వరరావు, సుందర్ కుమార్, బాలరాజు, నాగరాజు,రాము, చిత్ర నిర్మాణ సిబ్బంది సిహెచ్ రవీందర్ పాల్గొన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా దొడ్డి కొమురయ్య నిర్మాణ కమిటీ చైర్మన్‌గా అబ్దుల్ రహీం బాబా, కన్వీనర్‌గా జయ, జిల్లా చైర్మన్‌గా గుగులోతు సక్రు, కొమరయ్య చిత్ర నిర్మాణ మండల కమిటీ అధ్యక్షులుగా పానుగంటి రాధాకృష్ణ, కార్యదర్శిగా గిన్నారపు మురళీ తారక రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



రాష్ట్ర యోగా పోటీలకు మరిపెడ విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ- మరిపెడ

ఆగస్టు 25న మహబూబాబాద్ జిల్లాలోని జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్ హైస్కూల్‌లో జిల్లాస్థాయి యోగా పోటీలు నిర్వహించారు. మరిపెడ పాఠశాలకు చెందిన విద్యార్థులు అండర్-10నుంచి14 విభాగంలో 7వ తరగతి విద్యార్థులు లోకేష్, ఆఫ్రిద్ పాల్గొని ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకుని రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గురువారం పాఠశాల ఉపా ధ్యాయులు మాట్లాడుతూ... అక్టోబర్ 4, 5 2024 తేదీలలో సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధి ముదిరాజ్ భవన్‌లో జరిటే రాష్ట్రస్థాయి పోటీలలో వారు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, వ్యాయామ ఉపాధ్యాయులు రాజకుమారి, ఉపాధ్యాయ కార్యదర్శి రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్ రెడ్డి, లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదా బేగం, సురేష్, బాబురావు, రాజకుమారి, అనిత, సుధా, మంజు శ్రీ, పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు విజేతలను అభినందించి రాష్ట్ర స్థాయిలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్











నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతీ కార్యకర్త పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పార్టీ గుమ్ముడూర్ 1,2,3, శాఖ మహాసభలను ప్రారంభించారు. అంతకు ముందు అరుణ పథకాన్ని పార్టీ సీనియర్ సభ్యుల గుర్రాల జయ రాజు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాదుల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాజ్యంగ సంస్థలను లొంగతీసుకొని, తద్వారా రాజ్యాంగం నిర్వీర్యంకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. 370 ఆర్టికల్ రద్దు చేసి రాష్ట్రంను మూడు ముక్కలు చేసి కేంద్రపాలిత ప్రాంతాలుగా మర్చి కాశ్మీర్‌ను ఆదాని అంబానీలకు కష్టతా బెడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో పార్లమెంట్, అసెంబ్లీ, జిల్లా పరిషత్, మండలపరిషత్ గ్రామ పంచాయతీలకు ఒకేసారి ఎన్నికలు జరిపి అడ్డదారిలో అధికారం చేజిక్కిచ్చుకునేందుకు ఒకే దేశం ఒకే ఎన్నిక పేరిట జమిలి ఎన్నికలకు ప్రధాని మోడీ తెరలేపాడిని విమర్శించారు. చేసిన అభివృద్ధి ఏంటో చెప్పి ఓట్లు అడిగే దమ్ము మోడీకి లేదని తెలిపారు. కులమత,ప్రాంత విభేదాలు సృష్టించి ప్రాంతీయ పార్టీలను, రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. సనాతన దర్మం పేరిట బీజేపీ మతోన్మాదం ను రెచ్చగొడుతున్నదని చెప్పారు. సాయిబాబా దేవుడు కాదని, ముస్లిం అంటూ ఉటంకించడం దేనికి సూచకమని ప్రశ్నించారు. ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎంను) ప్రజలు ఆదరించి వచ్చే స్థానిక ఎన్నికల్లో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మున్సిపల్‌ఫ్లోడర్ లీడర్ సూర్నపు సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్, టౌన్ కార్యదర్శి సీతారాంనాయక్, టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, చింపిరి యాకయ్య, శాఖ కార్యదర్శి బేతమళ్ళ విజయలక్ష్మి, అక్కి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను అమలు చేయాలి

కురవి : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. గురువారం కురవి మండలం బలపాల గ్రామ మహాసభల ప్రారంభ సూచికంగా అరుణ పతాకాన్ని పార్టీ సీనియర్ నాయకులు లింగన్న, బోయిన అలయ్య ఆవిష్కరించారు. చిన్నబోయిన దర్గయ్య, పిట్టల సుభద్ర అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న పేదలకు గృహ నిర్మాణ పథకం వితంతువులు, వృద్ధులు, వికలాంగుల పెన్షన్లు పెంపుదల ఊసే లేదన్నారు. డబల్ బెడ్ రూమ్, దళిత బంధు ఇతర సంక్షేమ పథకాలు అమలు వైఫల్యం వల్లే కేసీఆర్ ప్రభుత్వంను ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పేదలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ప్రజలను కదిలించి పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. రైతు భరోసా తక్షణ విడుదల చేయాలని, ఉచిత కరెంటు, మహిళలకు ఆర్థిక సహాయం, వ్యవసాయ కూలీలకు 12 వేల సహాయం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం కూడా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీ నుండి నవంబర్ 15వతేదీ వరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగుతుండడంతో పేదలు ఇబ్బందుల పాలవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో ఉద్యోగాలన్నీ ఊడిపోతున్నాయని అన్నారు. బలపాల గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై తీర్మానాలు చేసి గ్రామ అభివృద్ధి కోసం భవిష్యత్తు పోరాటాలకు మహాసభ నాంది కావాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతనశాఖ కార్యదర్శిగా పిట్టల వెంకన్నను ఎన్నుకున్నారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు, మండల కార్యదర్శి మలేడి కోటయ్య, పార్టీ మండల కమిటీ సభ్యులు కట్ల కష్ణయ్య, రాయల మోహన్ రావు, పోతుగంటి మల్లయ్య, గొల్లపల్లి కష్ణ, గంధసిరి శ్రీనివాస్, కడియం సత్యం, తదితరులు పాల్గొన్నారు.

పార్టీని బలోపేతం చేయాలి : అలవాల వీరయ్య

మరిపెడ : ప్రజా ఉద్యమాలతో పార్టీని బలోపేతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలవాల వీరయ్య అన్నారు. గురువారం మరిపెడ మండలం తాళ్ల ఉకల్ సీపీఐ(ఎం) గ్రామశాఖ మహాసభ జరిగింది. వీరయ్య హాజరై మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా వామపక్షాలకు ఆదరణ లభిస్తుందని అన్నారు. కమ్యూనిస్టు దేశాలైన చైనా, క్యూబా, వియత్నాం, ఉత్తర కొరియా,లావోస్, శ్రీలంకలో ప్రజలు ఇబ్బందులు లేకుండా కమ్యూనిస్టుల వైపు మొగ్గుచూపుతున్నారని తెలిపారు. అమెరికా లాంటి దేశాల్లో సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలు సాగుతున్నాయని, దేశంలోమతోన్మాదరాజకీయాలుపెరుగుతున్నాయని, వాటికి వ్యతిరేకంగా ఉద్యమాలు వస్తున్నాయన్నారు. రానున్న ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఓటమి తప్పదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఆరు హామీలు, మూడు గ్రూపులుగా ఉందని ఏద్దేవా చేశారు. హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.అనంతరం తాళ్లవుకల్, బురహాన్‌పురం గ్రామాలకు పార్టీ శాఖ కార్యదర్శిగా పుల్లూరు దేవయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ మండల నాయకులు బాణాల రాజయ్య. నల్లబోలు లక్ష్మారెడ్డి, పుల్లూరి దేవయ్య, పద్మ లచ్చయ్య, రాములు, మురళి పాల్గొన్నారు.

రుణమాఫీ అమలు చేయాలి : రాముర్తి

మహబూబాబాద్ : ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ(ఎం) మహబూబాబాద్ మండలం మాదాపురం గ్రామ శాఖ మహాసభ బొడ్డుపల్లి బ్రహ్మం అధ్యక్షతన జరిగిన సభలో రామ్మూర్తి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట మేరకు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు అనంతరం వెంపటి యాకయ్య పార్టీ జెండా ఆవిష్కరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుకు పోరాటాలే మార్గమని అన్నారు కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బీజేపీ ప్రభుత్వం కుల మతాల మధ్య చీలికలు తీసుకువచ్చి విధ్వంసం రెచ్చగొట్టి పాలన కొనసాగిస్తుందని అన్నారు. దేశంలో రాష్ట్రంలో ప్రజల ప్రజాస్వామ్య హక్కులు కాలరాస్తోందన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. నూకల వెంకన్న, గొల్ల తిరుపతయ్య వెంపటి యాకయ్య, నూకల లింగన్న, శ్రీను, మధునక్కరాజు దూదిమెట్ల వేణు, పందిరి శ్రీను, ఏపూరి భరత్, పశువుల సతీష్, మనోజ్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) శ్రేణులు పోరాటాలు చేయాలి

గార్ల: వర్గ పోరాటాలే లక్ష్యంగా సీపీఐ(ఎం) శ్రేణులు క్షేత్ర స్థాయిలో పోరాటాలు చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని ముల్కనూరు గ్రామంలో పిట్టల ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగిన పార్టీ గ్రామశాఖ మహసభలో మాట్లాడారు. కేంద్రంలో నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చాక వ్యవసాయా రంగాన్ని నిర్వీర్యం చేసేందుకు నల్లా చట్టాలను తీసుకురావడం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీని నీరుగారుస్తున్నారని ఆరోపించారు. పేదల సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రైతులు,వ్యవసాయ కూలీలు, అసంఘటిత రంగ కార్మికుల పక్షాన నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ముందుగా సీనియర్ నాయకులు దబ్బా రాములు జెండాను ఎగురవేశారు. నాయకులు భూక్యహరి, వంగూరి వెంకటేశ్వర్లు, అలవాల సత్యవతి,జక్కా సత్యం, ఎల్లయ్య రమేష్, బుజ్జి, ప్రవీణ్ ఉన్నారు.

సీపీఐ(ఎం) ముల్కనూరుశాఖ కార్యదర్శిగా జెన్నె రమేష్

సీపీఐ(ఎం) ముల్కనూరు గ్రామశాఖ కార్యదర్శిగా జెన్నె రమేష్(శ్రీనివాస్)ను శాఖ మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పార్టీ విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.



ఘనంగా రాజీవ్ గాంధీ గ్వార్‌బాయ్ మత్య ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-గార్ల

రాజీవ్‌గాంధీ గ్వార్ బాయ్ మాత్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మండలంలోని తీర్లాపురం గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మానుకోట పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ హాజరై మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ చేసిన కృషి మరువలేని దని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని జెడ్పీటీసి, సర్పంచ్ లు, ఎంపిటిసిలను క్లీన్ సీప్ చేసేలా కృషి చేయాలని సూచించారు. మండలంలో ఇంటర్ సిటీ, శాతవాహన ఎక్స్ ప్రెస్ రైళ్ళ నిలుపుదల కు కృషి చేస్తానని అన్నారు. జిల్లా నుండి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కోసం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రావూరి వెంకట్రామయ్య, జర్పుల లచ్చిరాం నాయక్, సూరపురెడ్డి వెంకటరెడ్డి, గుండా వెంకట్ రెడ్డి,జె భీముడు నాయక్. కృష్ణ గౌడ్, శంషాద్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

కళాశాల సమస్యలు పరిష్కరించాలని ఎంపీకి వినతి

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ నిర్మాణం కు, కళాశాలలో ఫర్నిచర్ ఏర్పాటు కు నిధులు మంజూరు కు కృషి చేయాలని కళాశాల అధ్యాపకులు ఎంపి బలరాం నాయక్ కు వినతి పత్రం అందించారు.వినతి పత్రం అందజేసిన వారిలో అధ్యాపకులు చాంప్ల,వి.రవీందర్, బి.జోగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

బతుకమ్మ తల్లి విగ్రహానికి భూమి పూజ

- విగ్రహ ఏర్పాటుకు ముందుకొచ్చిన మామిడి కుటుంబం

నవతెలంగాణ- ఇనుగుర్తి

మండలం లోని అయ్యగారిపల్లె కేక్యర్లవానికుంట సమీపంలో బతుకమ్మ తల్లి విగ్రహ ఏర్పాటుకు మామిడి వంశ కుటుంబ సభ్యులు ముందుకొచ్చారు. గురువారం పూజారి యోగి సమక్షంలో మామిడి సోమయ్య చేతుల మీదుగా మామిడి కుటుంబ సభ్యులు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మామిడి బ్రదర్స్ మాట్లాడుతూ... సమాజ సేవలో తమవంతు ప్రయత్నం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడి సోమయ్య, మాజీ సర్పంచ్ మామిడి శోభన్, మాజీ ఎంపీటీసీ మామిడి జనార్ధన్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మామిడి వీరభద్రయ్య, రైతు కోఆర్డినేటర్ మాలోత్ మంగ్యానాయక్, మాజీ ఎంపీటీసీ మంజుల మంగ్యా, బానోత్ సూర్య నాయక్, మలిశెట్టి శ్యామ్, మాజీ ఉపసర్పంచ్ మద్దికుంట్లవెంకన్న, మామిడి సారయ్య, మామిడి వీరన్న, బొల్లు కృష్ణ, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మరిపెడలో గాలివాన బీభత్సం

- కూలిన చెట్లు, విరిగిన స్తంబాలు
- గుండెపుడిలో తప్పిన ప్రాణ ప్రమాదం



నవతెలంగాణ -మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలో బుధవారం రాత్రి అకాల గాలివాన బీభత్సం సృష్టించింది. అనేక ప్రాంతాల్లో చెట్లు విరిగి నేలకొరిగాయి. విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ట్రాన్స్ఫార్మర్లు ధ్వంసం అయినట్లు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. గురువారం గుండెపుడి గ్రామంలోదళిత కాలనీలోని వడ్లకొండ వీరన్న, వడ్లకొండ రాకేష్ ఇంటిపై యూప చెట్టు కింద పూరి గుడిసెలు ధ్వసమైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈదురు గాలులకు తట్టుకోలేక పక్కింటి వారి ఇంట్లో తలదాచుకున్నామని బాధితులు వాపోయారు. ఇంట్లో సామాన్లు, ఉప్పు పప్పు బియ్యం, మొత్తం దెబ్బతిని రోడ్డున పడ్డామని వాపోయారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. స్థానిక ఆలయం వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ స్తంభం విరిగిపోయి, విద్యుత్ వైర్లు ఎక్కడికక్కడే తెగిపోయి గ్రామానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొంది. మున్సిపాలిటీ పరిధి పలు వార్డులలో స్తంభాలు నేలకొరిగాయని తండా వాసులు, కౌన్సిలర్లు తెలిపారు. ఆర్లగడ్డ తండాలో మెయిన్ రోడ్డుపై వైర్లు తెగి రోడ్డుపై పడ్డాయని, ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో తృటిలో ప్రమాదం తప్పిందని స్థానికులు పేర్కొన్నారు. వీరారం గ్రామంలో విద్యుత్ సరఫరా లేక చీకటి మాయంగా ఏర్పడిందనీ గ్రామస్తులు తెలిపారు. ఆగస్టు నెల 31న వచ్చిన భారీ వరదలకు ఈ ప్రాంత ప్రజలు తీవ్రంగా నష్టపోగా నిన్న రాత్రి అకాలంగా వచ్చిన గాలివానకు అపార నష్టం జరిగినట్లు తెలిసింది.

కాంగ్రెస్ నాయకుల వ్యాఖ్యలు తగవు

బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఇనుగుర్తి

కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పై చేసిన వ్యాఖ్యలు తగవని బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి మండిపడ్డారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి కేసముద్రం, ఇనుగుర్తి మండలాల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి మాట్లాడారు. మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ పై మాట్లాడిన వ్యాఖ్యలు సరికావన్నారు. మండలం ఏర్పాటు శంకర్ నాయక్ కృషి వల్లే అయ్యిందని తెలిపారు. దీంతో ఆ పార్టీలో కీలక పదవి దక్కిందన్న విషయం మరచిపోయారా అని ప్రశ్నించారు. ఊసరవెల్లి మాదిరిగా పార్టీలు మారిన నాయకులు మాట్లాడడం విడ్డూరగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి ఉమ్మడి కేసముద్రం, ఇనుగుర్తి మండలాలకు రూపాయి కేటాయించలేదని మండిపడ్డారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, పాఠశాలలకు మరమ్మత్తులు చేయకపోవడం దౌర్భాగ్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల చంద్రయ్య, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, మీజీ ఎంపీటీసీలు పింగిలి రజిత శ్రీనివాస్, మాలోత్ మంజుల మంగ్య నాయక్, పార్టీ కార్యదర్శి గండు నాగన్న, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి దేవేందర్, గుగులోతు నరేందర్, సీనియర్ నాయకులు పప్పుల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



పక్కాగా సర్వే నిర్వహించాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం సూచించిన ప్రకారం డిజిటల్ ఫ్యామిలీ సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. గురువారం మహబూబాబాద్ పట్టణంలోని రజాల్ పెట్, సలార్ తండలో జరుగుతున్న డిజిటల్ ఫ్యామిలీ సర్వే ను పరిశీలించారు. మహబూబాబాద్ పట్టణం రజాల్ పెట్, సలార్ తండా, దంతాలపల్లి రామవరం, మరిపెడ పట్టణం,14, వార్డు, లలో డిజిటల్ సర్వే జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. ఇంటింటికి తిరిగి ప్రత్యేక బృందాలు సర్వే నిర్వహిస్తున్నామన్నారు. ఒకరికి ఒక డిజిటల్ ఐడి, మొత్తం ఫ్యామిలీకి డిజిటల్ ఐడి ద్వారా పూర్తిగా డిజిటలైజేషన్ చేయడం జరుగుతుందన్నారు.పక్కాగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక తహసీల్దార్ భగవాన్ రెడ్డి పాల్గొన్నారు.

'వైద్యులు అందుబాటులో ఉండాలి'

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేసే వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి సత్వర సేవలు అందించాలని ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కే హైమావతి అన్నారు. గురువారం మహబూబాబాద్ స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిని ఆమె సందర్శించారు. సీజనల్ వ్యాధుల తీవ్రత, మందుల సరఫరా, వైద్యుల లభ్యత, అందుబాటులోని పడకలు, వైద్య సేవలు, రిపోర్టింగ్ విధానం, ల్యాబ్ పరీక్షలు నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. అలాగే ఆస్పత్రి లోని అన్ని విభాగాలను సందర్శించారు. జనవరి నుండి సెప్టెంబర్ వరకు నమోదైన డెంగ్యూ మలేరియా వివరాలను, ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఎంఎల్‌హెచ్‌పీలు హెచ్ఐవీ స్క్రీనింగ్ చేయాలన్నారు. పాజిటివ్‌గా నిర్ధారణ అయితే జిల్లా కేంద్రం లోని ఐసిటిసి సెంటర్‌కు పంపించి కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. ఆమె వెంట అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ రాజ్‌కుమార్, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్, డీఎంహెచ్ఓ మురళీధర్, ప్రోగ్రాం ఆఫీసర్ సుధీర్‌రెడ్డి, ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, ఫిజీషియన్ డాక్టరు సుధాకర్, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ పాల్గొన్నారు.

మంచినీటి సమస్య రాకుండా చూడాలి

మిషన్ భగీరథ సీఈ లలిత

నవతెలంగాణ - కురవి

గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సమస్య రాకుండ చూడాలని మిషన్ భగీరథ సీఈ లలిత అన్నారు. నాలుగు రోజుల నుండి కురవి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలకు చెందిన మిషన్ భగీరథ సహాయకులకు మంచినీటిపై అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి గురువారం ముగించారు. శిక్షణ తీసుకున్న సహాయకులకు ధ్రువపత్రాలు అందించి ఆమె మాట్లాడారు. గ్రామాలలో ప్రజలకు మిషన్ భగీరథ నీటిపై అవగాహన లేకపోవడంతో నేటికీ కొంతమంది ప్రజలు బావి నీటిపై ఆధారపడుతున్నారని అన్నారు. గ్రామాలకు పోయిన తర్వాత మీరు ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. పైపుల లీకేజీలతోపాటు నీటి శుద్ధి చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రజలు మిషన్ భగీరథ నీటిని తాగే విధంగా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ కృష్ణారెడ్డి, అనూష, స్వామి దాస్, హనుమంతు, ప్రీతీతదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

6

వరంగల్-ములుగు

శుక్రవారం అక్టోబర్ 4, 2024



ఈనెల 5 లోపు ధృవీకరణ పత్రాలు సమర్పించాలి

జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్

నవతెలంగాణ - ములుగు

ఉపాధ్యాయ పోస్టులకు అర్హత పొందిన అభ్యర్థులు ఈనెల 5వ తేదీ లోగా వారి ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లాలో 192 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడానికి డీఎస్సీ పరీక్షల ద్వారా 576 మంది అర్హత పొందారని వీరిలో 1:3 ప్రకారం పోస్టులను భర్తీ చేయడం జరుగుతుందని, 1:3 నిష్పత్తిలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 5వ తేదీ వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహిస్తారని అన్నారు. అర్హత పొందిన వారికి త్వరలోనే అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పూర్తి వివరాల కోసం జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని సంప్రదించాలని కలెక్టర్ కోరారు.



కామాంధుడికి ఉరిశిక్ష విధించాలి

కురుమ సంఘం జిల్లా నాయకులు డిమాండ్

నవతెలంగాణ కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు చీర అశోక్ మాట్లాడుతూ సిద్ధిపేట జిల్లా గురువన్న పేటా గ్రామానికి చెందిన బహుజన వర్గానికి చెందిన కురుమ ఆడబిడ్డపై కామాంధుడు చేసిన అఘాయిత్యానికి బాలిక బలి కావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి ఘటనలు చాలా జరుగుతున్నాయని, ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సదరు కామాందుడికి ఉరిశిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే తెలంగాణ వ్యాప్తంగా బహుజనులు ఏకమై పెద్ద ఎత్తున ధర్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మధుగిరి పెద్ద సాంబయ్య, కేసముద్రం మండల అధ్యక్షులు జూకంటి కుమార్ స్వామి , గౌండ్ల యాదగిరి, ఏరా ముత్తయ్య, మధుగిరి చిన్న సాంబయ్య , తుప్పతి ఐలయ్య, మంగ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యుద్దీపాలు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్

ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు సద్దుల బతుకమ్మ విజయదశమి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రదాన చౌరస్తా వద్ద శ్రీపాదరావు విగ్రహం వద్ద ఉన్న కరెంట్ స్విచ్ ఆన్ చేసి సెంట్రల్ స్ట్రీట్ లైట్స్ ను పీఏసీఎస్ చైర్మన్ సల్ల తిరుపతి రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు కటకం అశోక్, మాజీ ఎంపీటీసీలు ఆకుతోట సుధాకర్, మంచినీళ్ల దుర్గయ్య, మైనార్టీ అధ్యక్షులు ఏజాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వామన్ రావు,వెన్నపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అశ్రర్ ఖురేషి, కోట సమ్మయ్య, కడార్ల నాగరాజు, ధగాం సంతోష్, రాఘవేంద్ర, హరీష్, కృష్ణమోహన్,రాఫ్,చేకూర్తి రాజబాబు, మురహరి రాజేందర్, మాజీ సర్పంచులు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, ఎస్సి, ఎస్టీ, బిసి, మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

బాబురావు కుటుంబానికి ఎంపీ బలరాంనాయక్ పరామర్శ

నవతెలంగాణ- ఇనుగుర్తి



మండల కేంద్రంలో డిసిసి ఎస్సీ సెల్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు బుజ్జి నూరి బాబురావు భార్య గుజ్జునూరి రామతార ఇటీవల అనారోగ్యంతో మరణించారు. కాగా బాబురావు ఇంటికి ఎంపీ పోరిక బలరాం నాయక్ వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో బాబురావు కుటుంబానికి ఏ ఆపతి వచ్చినా అండగా ఉంటానని అన్నారు. వారి కూతురు చదువుకు కృషి చేస్తానని అన్నారు. అల్లం నాగేశ్వరరావు, సీతరాం రెడ్డి ,మేకల వీరన్న యాదవ్, హెచ్ వెంకటేశ్వర్లు, గంజి రాజేందర్ రెడ్డి, చిన్నలకట్టయ్య, భైరూ అశోక్ గౌడ్, వెంకన్న, మురళి, ప్రశాంత, సందీప్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ములుగు జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దుతా : మంత్రి సీతక్క

నవతెలంగాణ-మంగపేట

పల్లె నుంచి పట్నం వరకు ప్రతి గ్రామాన్ని అభివద్ధిలో నిలిపి ములుగు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అగ్రగామిగా తీర్చి దిద్దుతానని రాష్ట్ర పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం మండలానికి వచ్చిన సీతక్క మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయంలో పక్కన గల బస్టాండ్ కోసం నిర్దేశించిన స్థలంలో నూతన బస్టాండ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. బస్టాండ్ నిర్మాణం కోసం ప్రభుత్వం 52 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసిందని తెలి పారు. బస్టాండ్ ఆవరణలో వ్యాపార సముదాయాల నిర్మాణానికి భవిష్యత్ లో మరిన్ని నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని కోటి పది



లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. మంగపేటలో కూరగాయల వ్యాపారులకు అనుకూలంగా ఉండేందుకు కూరగాయల మార్కెట్ నిర్మాణం చేయిస్తానని మండల కేంద్రంలో డబల్ రోడ్డు వచ్చే విధంగా రోడ్డు విస్తరణ చేపించడంతోపాటు మురుగు నీటి పారుదల కోసం సైడ్ కాలువలు నిర్మిస్తామని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రోడ్లు మొరుగునీటిపారుదల కోసం సైడ్ కా



లువలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నామని వెల్లడించారు. ములుగు నియోజకవర్గంలోని ప్రతి మండలం ఆధ్యాత్మికంగా పర్యాటకంగా ప్రత్యేకతలను కలిగి ఉందని ఆ దిశగా అన్ని మండలాలను అభివృద్ధి చేస్తామని అన్నారు.

బతుకమ్మ ఆడిన సీతక్క

జ్యోతి మండల సమైక్య ఐసిడిఎస్‌ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకలకు హాజరైన సీతక్క, బతుకమ్మ ఆటలో పాల్గొని ఆడి పాడారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో స్త్రీల కోసం పిల్లల కోసం అమలవుతున్న పలు సంక్షేమ పథకాల గురించి ఐసిడిఎస్ సిడిపిఓ హేమలత సీతక్కకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర, మండల ప్రత్యేక అధికారి తులా రవి ఎంపీడీవో బద్రు, ఇన్చార్జి తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు ఎంపీఓ శ్రీకాంత్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, మండలశాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి, పల్లి శివయ్య, అయ్యోరి యానయ్య, ముత్తినేని ఆదినారాయణ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, హిదాయాతుల్లా వెంకట్ రెడ్డి, ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రావణాసుర వద ఉత్సవ స్థలంను ఎస్ఐ వెంకటేశ్వరరావు పరిశీలన

నవతెలంగాణ- ములుగు

ములుగు జిల్లా కేంద్రంలో ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని భారీగా రావణాసుర వధ పనులను ఉత్సవ సమితి సభ్యుల ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. విజయదశమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించబోయే రావణాసుర వద ఉత్సవ స్థలన్ని గురువారం ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. కమిటీ సభ్యులతో మాట్లాడి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని, ఉత్సవానికి వచ్చే ప్రజలకు ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎస్ఐ మాట్లాడుతూ సుమారు 10వేల మందికి పైగా హాజరయ్యే కార్యక్రమానికి పూర్తి స్థయిలో కమిటీ సభ్యులు ఎర్పాట్లు చేయాలని అన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం విద్యుత్ దీపాలంకరణ ఏర్పాటు చేయాలన్ని సూచించారు. ఉత్సవాలు



జరుగుతున్న క్రమంలో అగ్నిమాపక మరియు అంబులెన్స్ సేవలను అందుబాటులో అందుబాటులో ఉంచుకోవడంతో పాటు వాటి అనుమతులు తీసుకోవాలని కోరారు. ప్రజల రద్దీని అంచనా వేసి సభా ప్రాంణంలో క్యూ లైన్ లను పెట్టలన్నారు. గత 20 సంవత్సరాలుగా రావణాసుర ఉత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించి ప్రజలలో స్నేహ భావాన్ని నింపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు గంద్రకోట కుమార్, ఉపాధ్యక్షులు ఓడ రాజు, కొత్త సురేందర్, గందె రాజు, మాదారి జనార్ధన్, జర్పల పవన్, భూమ నరేష్, పాడ్య చంటి, చెలుమల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



గౌడ్లు అన్ని రంగాల్లో రాణించాలని

కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి శీనివాస్‌గౌడ్

నవతెలంగాణ - ములుగు

గౌడలు అన్ని రంగాల్లో రాణించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్లు గౌడ్ లకు పిలుపునిచ్చారు. ఇటీవల విడుదల అయినా డీఎస్సీ ఫలితాల్లో ఎస్జిటిలో జిల్లాస్థాయిలో మొదటి స్థానం లో నిలిచిన అబ్బాపూర్ గ్రామానికి చెందిన మోటపోతుల అరుణ్ గౌడ్‌ను సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం గాంధీ చౌక్ హల్ లో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా రవిగౌడ్, శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడులు అన్ని రంగాల్లో ముందుకు రావాలని అన్నారు. కల్లుగీత కార్మిక సంగం కార్మికుల హక్కుల తో పాటూ గౌడ ఉద్యోగుల హక్కుల కోసం కూడ కృషి చేస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అరెల్లి రవిగౌడ్, మోటపోతుల సురేందర్ గౌడ్,గట్టు శంకర్ గౌడ్, వేముల దుర్గ ప్రసాద్ గౌడ్, పులి ప్రకాష్ గౌడ్, తడుక బీస్మ గౌడ్, పైడి మల్ల రంజిత్ గౌడ్, పైడిమల్ల రామన్నగౌడ్, పైడిమల్ల రాజేష్‌గౌడ్, మోటపోతుల సాత్విక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భాస్కర్‌కు పీడీఎస్‌యూ నివాళి

నవతెలంగాణ - ములుగు

పూర్వ రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా నాయకుడు, ములుగు మండలం బండారుపల్లి గ్రామానికి చెందిన గన్నేరుల భాస్కర్ అనారోగ్యానికి గురై మృతిచెందిన గన్నేరుల భాస్కర్ భౌతికకాయంపై పీడీఎస్‌యూ పూర్వ జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, ఉమ్మడి జిల్లా నాయకులు పెండెం రాజేందర్, గుగులోతు సమ్మన్న గురువారం పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. భాస్కర్ మరణం ములుగు ప్రాంత ప్రజలకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నూనె శ్రీనివాస్, బుర్రి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి సీతక్క వ్యక్తిగత సహాయకుడు సతీష్ జన్మదినం

నవతెలంగాణ- ములుగు

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క వ్యక్తిగత సహాయకుడు బండారి సతీష్ పుట్టినరోజు వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ అయూబ్ ఖాన్ అధ్యక్షతన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట మట రఘు



ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కేక్ కటింగ్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్,జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నర్సింహారావు, కన్నాయిగూడెం మండల అధ్యక్షులు అఫ్సర్ పాషా,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్యమాజీ జడ్పీటీసీ ఎస్ కె చందు, టౌన్ అధ్యక్షుడు ఎండీ సులేమాన్,మండల యూత్ అధ్యక్షుడు గద్దల నవీన్, టౌన్ యూత్ అధ్యక్షులు బండారి లక్కీ,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలంటూ మోసం..

తస్మాత్ జాగ్రత్త....

అలాంటి వారిపై ఫిర్యాద చేస్తే కేసులు నమోదు చేస్తాం

జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య

నవతెలంగాణ- ములుగు

జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తున్నారని, వారి పట్ల నిరుద్యోగ యువతీ, యువకులు జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వారిపై ఫిర్యాదు చేస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. ఈ మధ్యకాలంలో కొంతమంది వ్యక్తులు అమాయకులైన నిరుద్యోగ యువతీ, యువకులను వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వారికి 9836330846 నంబర్ నుండి ఫోన్ చేసి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో స్టాఫ్ నర్సులు ,ఎంఎల్హెచ్పి(ఎంఎల్హెచ్‌ఓ), ఉద్యోగాలు ఉన్నాయని నమ్మించి మోసగిస్తున్నారని వారి దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్టు సమాచారం అందిందని అన్నారు. అలాంటివారు చేతుల్లో మోసపోకూడదని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఫోన్లు చేస్తూ వారిని మోసాలకు గురి చేస్తున్నారని, అటువంటి ఫోన్స్ కాల్లకు ,మోసపోవద్దని తెలిపారు. ఏదైనా పోస్ట్ ప్రభుత్వం నుండి అనుమతి పొందిన, లేదా ప్రస్తుతం పని చేస్తున్న వారిలో ఏదైనా పోస్ట్ ఖాళీ అయిన, నిబంధనల మేరకు డిస్టిక్ సెలక్షన్ కమిటీ ,డిస్టిక్ కలెక్టర్ అనుమతితో మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి ఆ పోస్టులను భర్తీ చేస్తామని తెలిపారు. నిరుద్యోగులు ఒకవేళ మోసానికి గురైనట్టు తెలిస్తే ఆఫీసుకు వచ్చి దరఖాస్తు ఇస్తే వారిపై క్రిమినల్ చర్య



తీసుకుంటామని ఆయన తెలిపారు.

పాముకాటుతో బాలుడు మృతి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ



పాము కాటుతో బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని శంకరాజపల్లిలో గురువారం చోటుచేసుకుంది. బాలుడి తల్లిదండ్రులు సుమన్ మానస తెలిపిన వివరాల ప్రకారం.. పని రీత్యా సుమన్ హనుమాన్ నగర్‌లో ఉంటున్న తన చెల్లి ఇంటికి వెళ్లి నెల రోజులుగా అక్కడే ఉంటున్నాడు. సుమన్ మద్యానికి బానిసకాగా తల్లి కూలినాలి చేస్తూ పిల్లలని పోషించుకుంటుంది. మంగళవారం వారి బాలుడు మంతేన గగన్(4) పాము కాటుకు గురయ్యాడు. సాయంత్రం ఇంటికి వచ్చిన తల్లి గగన్‌ను గమనించి ఏటూరు నాగారం సామాజిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ ఒక రోజంతా చికిత్స పొందిన బాలుడు పరిస్థితి విషమించి గురువారం మృతిచెందాడు.

ధరల గోల.. జనం విలవిల

పప్పులు, నూనెలు.. నిప్పులే, వినియోగదారులపై భారం

నవతెలంగాణ-మల్హర్‌రావు

పండగల వేళ ధరల మంట వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. కారణమేదైనా వినియోగదారుడు బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీయాల్సిన దుస్థితి. ఓ వైపు కూరగాయల ధరలు పెరుగుతుండగా తామేం తక్కువ కాదంటూ పప్పులు, నూనెల ధరలు పెరగడంతో మధ్యతరగతి జీవుల వంటింటి బడ్జెట్ రెండింతలవుతోంది. నెల రోజుల క్రితం పప్పులు, నూనెల ధరలు తక్కువగా ఉండగా తాజాగా అమాంతం పెరిగాయి, కందులు, పెసర మార్కెట్కు వచ్చినపుడు మాత్రం కనీస మద్దతు ధరకు అతి తక్కువగా కొనుగోలు చేస్తుండగా పప్పుల ధరలు మాత్రం తగ్గకపోవడం గమనార్హం.గతంలోనే పప్పులపై పన్నులను కేం ద్రం పూర్తిగా ఎత్తివేయగా ధరలు నేల చూపులు చూడాల్సి ఉండగా పెరగడం ఆ శ్చర్యానికి గురి చేస్తోంది.

మండలానికి ఇతర ప్రాంతాల నుంచి పప్పుల దిగుమతి జరుగుతోంది. జీఎస్టీ అమలు తర్వాత పన్నులను తొలగించి నందున గతంలో విక్రయించిన దానికన్నా తక్కువ ధరలకు పప్పులను విక్రయించాలి. కానీ, గతంలోనూ ఇప్పుడూ హోల్సేల్ మార్కెట్లో కిలో కంది రూ.170, పెసర పప్పు రూ.150ల చొప్పున విక్రయిస్తున్నారు. చిరువ్యాపారులు కందిపప్పు రూ.180, పెసర రూ.160 చొప్పున వినియోగదారులకు విక్రయిస్తు న్నారు. మండల వ్యాప్తంగా రోజుకు రెండు క్వింటాళ్ల కందీపప్పు వినియోగం జరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతుండగా. ఈ లెక్కన కిలోకు అదనంగా రూ.20వరకు దోచుకుంటున్నారు. అంటే ఒక్కో క్వింటాలుకు ఆదనంగా రూ.2వేలు ఆవుతుండగా అదనంగా వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. పెసర పప్పు కూడా అంతే భారం పడుతోంది. కంది, పెసర పప్పులపై రోజుకు రూ.4 వేల చొప్పున నెలకు రూ.40వేల భారం వినియోగదారులపై పడుతోంది.

సుంకం పెంపుతో నూనె ధర సలసల

కేంద్ర ప్రభుత్వం వంట నూనెలపై 20శాతం సుంకం విధించగా విపణిలో ధరలు మండిపోతున్నాయి. సుంకం పెంపు తరువాయి వ్యాపారులు కత్రిమ కొరత సష్టిస్తున్నారు. తమ వద్ద భారీ ఎత్తున స్టాక్ ఉండగా నల్లబజారుకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పాత స్టాక్ను కొత్త ధరలకు విక్రయి స్తున్నారు. లీటరు ప్యాకెట్పై గరిష్ఠంగా రూ.20కి పెంచగా వినియోగదారుల జేబును గుల్ల చేస్తున్నారు. పామాయిల్ ధర పక్షం రోజుల క్రితం రూ.80 ఉండగా తాజాగా రూ.110 విక్రయిస్తున్నారు.పల్లి నూనె రూ.190 చేరడం ఆందోళనరపరిణామం.మండలంలో పప్పుల వినియోగం రోజుకు కందిపప్పు 200 కిలోలు,పెసర 150 కిలోలు అవుతున్నట్లుగా తెలుస్తోంది.దీంతో ప్రజలపై నెలకు రూ.లక్ష 20 వేల అదనపు భారం పడనుంది.

ప్రస్తుతం ధరలు ఇలా..

కందిపప్పు రూ.150,పెసరపప్పు రూ. 100,శనగపప్పు 130,మినపపప్పు రూ.120. నూనెల ధరలు (లీటరు.. రూపాయల్లో.. పామాయిల్ రూ.110, సన్ ఫ్లవర్ రూ.130, పల్లి నూనె రూ.190,రైస్ బ్రాన్ రూ.140కి చేరడం ఆందోళనకర పరిణామం.



పండగ పూట ఇదేంటి..? : శారద గృహిణి

ఏటా పండగల సమయంలో ధరలను పెంచేస్తున్నారు. నూనెల ధరలను ఇంతగా పెంచితే సగటు జీవి ఎలా పండగ చేసుకుంటారు. వ్యాపారులు సిండి కెట్గా మారి దోచుకుంటుంటే అడ్డుకునేవారే కరవయ్యారు. గతంలో కంది పప్పు రూ.70 ఉండగా ఇప్పుడు రూ.150కు చేరింది.

ఏటికేడు పెంచుతున్నారు : గట్టమ్మ గృహిణి

పప్పులకు గతంలో జీఎస్టీ. మినహాయించగా ధరలను తగ్గించినట్లు తగ్గించి మళ్లీ పెంచేశారు. కానీ ఇప్పటివరకు ధరల స్థిరీకరణ జరిగిన దాఖలాలే లేవు. ఏటికేడు. పెరుగుతున్నాయే తప్ప తగ్గింది లేదు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : చల్లా

నవతెలంగాణ-సంగెం



కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారిని ఆదుకుంటామని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు కోడూరు సదయ్య తండ్రి కోడూరు మల్లయ్య కొద్దిరోజుల క్రితం మతి చెందారు. ఈ సందర్భంగా గురువారం మల్లయ్య కుటుంబ సభ్యులను చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మల్లయ్య మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగాఉంటామన్నారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవలే మృతిచెందిన బిట్ల రాజేశ్వర్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం గౌడ్, మాజీ సర్పంచ్ గుండేటి బాబు, జిల్లా జాగతి అధ్యక్షుడు యార బాలకష్ణ, మండల నాయకులు వీరేశం, మన్సూర్ అలీ, కక్కెర్ల శరత్ , బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన చిన్నారుల ఫ్యాషన్ షో

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

నక్కలగుట్ట, హన్మకొండలో జీకేఆర్ ఎంటర్టైన్మెంట్ ఫౌండర్ గడ్డల రాజేష్ ఆధ్వర్యంలో హన్మకొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హెూటల్ లో చిన్నారుల ఫ్యాషన్ షో ని గ్రాండ్ గా నిర్వహించారు. ఇందులో 40 మంది వరకు పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. మొదటి రౌండ్ ర్యాంప్ వాక్, రెండవరౌండ్ టాలెంట్ రౌండ్ మూడవరౌండ్ చిన్నారులు వారి తల్లిదండ్రులతో ఉత్సాహంగా ర్యాంప్ వాక్ చేయించడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో చోటా పటాక బడా ధమాకా రిజ్వాన్, ఈవెంట్ ఆర్గనైజర్ స్వీటీ, భాను డిజైనర్స్, స్నేహ బ్యూటీ పార్లర్, అల్లూరి ఏజెన్సీ రోహిత రావుల అతిధులుగా పాల్గొనటం జరిగింది. ఈ ఫ్యాషన్ షో అనంతరం పాల్గొన్న చిన్నరులందరికీ మెడల్స్, సర్టిఫికెట్స్‌తో సత్కరించారు. ఫ్యాషన్ షో ఆర్గనైజర్ రంజిత్ తలగంప అందరికీ అభినందనలు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన దూదిపాల ఆదిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించాడు. గురువారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చందుపట్ల సత్యపాల్ రెడ్డి సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట బిజెపి జిల్లా నాయకులు రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకష్ణ, సీనియర్ నాయకులు గంగుల రమణారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు రమణయ్య మృతి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గిరబోయిన రమణయ్య గుండె నొప్పితో బాధపడుతూ బుధవారం రాత్రి మరణించాడు. గురువారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ సందర్శించి ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ దుబాసి కష్ణమూర్తి, పరకాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ వైద్యుల వెంకట రాజిరెడ్డి, నాయకులు ఎండి వలిహైదర్, ముస్కుల నరేష్ రెడ్డి, మారపెల్లి కట్టయ్య పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కాశీబుగ్గ దసరా కమిటీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను గురువారం కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చిన్న వడ్డేపల్లి చెరువు సమీపంలో నిర్వహిస్తున్న బతుకమ్మ, రావణాసుర వద దసరా వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమ నిర్వహణకు కావలసిన ఏర్పాట్లపై మంత్రి కొండా సురేఖను కోరగా వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా మంత్రిగా ఉత్సవ సమితికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ మంత్రి హామీ ఇచ్చారు. ఈసందర్భంగా దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు మంత్రి కొండ సురేఖకు బొకే అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ బయ్య స్వామి కార్పోరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ప్రతినిధులు చిలువేరు శ్రీనివాస్, గుల్లపల్లి రాజ్ కుమార్, సిద్ధోజు శ్రీనివాస్, దాసరి రాజేష్, ఓం ప్రకాష్ కొలారియా, థామస్, కూచన రవీందర్, వేముల నాగరాజు, రామ యాదగిరి, సిందం చంద్రశేఖర్, క్యాతం రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న లోలెవెల్ కాజ్ వే పనుల ప్రారంభం

నవతెలంగాణ-నెక్కొండ



నెక్కొండ- కేసముద్రం మార్గంలో వెంకటాపురం శివారులో లోలెవెల్ కాజ్వే ఇటీవల వరదలకు పూర్తిస్థాయిలో దెబ్బతింది. పూర్తిస్థాయిలో రహదారి దెబ్బతినడంతో రవాణాకు ఆటంకంగా మారడంతో పరిష్కారంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నిధులను మంజూరు చేసి కల్వర్టు పనులను గురువారం ప్రారంభించి పనులను పరిశీలించారు. ఇటీవల భారీ వరదల కారణంగా లో లెవెల్ కాజ్వే ల నడుమ వరదల వల్ల ఇరుక్కున్న బస్సు ప్రమాదాన్ని గుర్తించి ఎమ్మెల్యే, కలెక్టర్ తక్షణంగా పరిష్కారాన్ని కల్వర్టు పనులను ప్రారంభించారు. కాజ్వేని సందర్శించి కల్వర్ట్ మరమ్మతు పనులను పరిశీలించిన నర్సంపేట ఎమ్మెల్యే మరమ్మత్తు పనులను పటిష్టంగా చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ, నర్సంపేట మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్‌రెడ్డి, పాలాయి శ్రీనివాస్, నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, నర్సంపేట కోర్ట్ ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, నాయకులు చెన్నకేశవులు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుడియా తిరుమల్, మాజీ సర్పంచ్ వంగాల బాబు, శ్రీనివాస్, డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని అప్పలరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు తిప్పని రమేష్ సతీమణి తిప్పని రమాదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హాజరై రమాదేవి చిత్రపటానికి పూలమల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామానంద్, మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్ రెడ్డి, పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, అప్పలరావుపేట మాజీ ఉప సర్పంచ్ అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి, నర్సంపేట కోర్ట్ ఏజిపి బండి శివకుమార్, చెన్నకేశవులు, లావుడ్యా తిరుమల్, జనార్ధన్, సురేష్, రవి, శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు.

శ్రీరత్నలో నవోదయ ప్రతిభా పాటవపోటీలు

నవతెలంగాణ-సంగెం

మొండ్రాయి గ్రామంలోని శ్రీరత్న పాఠశాలలో నిర్వహించిన నవోదయ మాక్ టెస్ట్‌లో అదే పాఠశాలకు సంబంధించిన ముస్కు దివ్య మొదటి ర్యాంకు సాధించిందని పాఠశాల ప్రిన్సిపల్ కరస్పాండెంట్ మచ్చిక వెంకటేశ్వర్లు తెలిపారు.గురువారం శ్రీ రత్న విద్యాలయంలో పోషాల భద్రయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నవోదయ మాక్ టెస్ట్ కు మండలంలోని పల్లార్గూడ గ్రామానికి చెందిన విధాత పాఠశాల, నోటరీ డేమ్ పాఠశాలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు 45 మంది పరీక్షకు హాజరుకాగా అందులో విధాత పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు సాత్విక్, శ్రీకర్ ద్వితీయ తతీయ స్థానాల్లో నిలిచారు.మొదటి, ద్వితీయ,తతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శ్రీ రత్న విద్యాలయ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో విధాత పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మణ్, గాయపు రాజిరెడ్డి ఉపాధ్యాయినిలలో శ్రీరత్న వైస్ ప్రిన్సిపల్ వనజ, స్రవంతి, మంజుల, సునీత, అనిత, రమ్యశ్రీ, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఓటర్ల సవరణ జరిగే వరకు కాశగూడెంలో ఎన్నికలు జరుపవద్దు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మండలంలోని కాశగూడెంలో ఓటర్ల సవరణ జరిగేంత వరకు గ్రామపంచాయతీ ఎన్నికలు జరుపకూడదని గ్రామ ప్రజలు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీవోపై చర్యలు తీసుకుని తమగ్రామానికి న్యాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. వార్డుల వారీగా ఉన్న పాత ఓట్లను తమకు అనుకూలమైనవార్డుల్లో చేర్చడం వల్ల ప్రయోజనం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ఎందుకు వార్డు మార్పు చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా షేక్ హుస్సేన్ తమ తల్లి షేక్ అమల్‌బీ తమ వారసత్వంగా ఐదో వార్డ్ లో నివసిస్తున్నారు. వారిని రెండో వార్డ్ లోకి మార్చారని ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శికి మనవి పత్రం ద్వారా తెలుపగా సంబంధిత స్పెషల్ అధికారి ఎంపీడీవోకు సమస్యను తీసుకెళ్లలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా వార్డుల సవరణ జరిగేంతవరకు గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగకుండా చూడాలని వినతి ద్వారా వారు విజ్ఞప్తి చేశారు.

మూసిపై కేటీఆర్ రెండు నాలుకల ధోరణి

- **టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్**



నవతెలంగాణ-ఐనవోలు

మూసీ నది ప్రక్షాలనకై కెటిఆర్ రెండు నాలుకల ధోరణి ఆయన దిగజారుడుతనానికి నిదర్శనమని బండి సుధాకర్ గౌడ్ ఐనవోలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేటిఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నపుడు ఆయన అధ్యక్షతన నానక్ రామ్ గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడర్ ఆఫీస్ లో జనవరి నెల 2022 సంవత్సరంలో అప్పటి మూసీ రివర్ డెవలప్ మెంట్ చైర్మన్ సుధీర్‌రెడ్డి, స్పెషల్ సిఎస్ అరవింద్ కుమార్, ఎంఆర్ డీసీఎల్ ఎండీ ఐపిఎస్ అధికారి విశ్వజిత్ కంపాటి, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, చంద్ర కళ, మాలతిలతో రివ్యూ మీటింగ్ పెట్టింది వాస్తవం కాదా అని అన్నారు. ఆ సమావేశంలో మూసీనది బఫర్ జోన్ నిర్ధారించుటకు ఎడమవైపు 55 కిమీ కుడి వైపు 55 కిమీ హద్దులు నిర్ధారించాలని ఆదేశించింది వాస్తవం కాదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. కేవలం తాగు, సాగునీరు కోసం అనంతగిరి కొండల్లో పుట్టి మిర్యాలగూడలోని నడికుడ దగ్గర కృష్ణానదిలో కలిసే మూసీనది ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజల కు సాగు, తాగు నీరుకు ఉపయోగపడ్డ మూసీ నది నగర పరిధిలో కలుషితమవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాలన కార్యక్రమం చేబడితే కేటీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఒక లాగా, అధికారం లేనప్పుడు ప్రజలను రెచ్చగొట్టడం ఆయన ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా అని అన్నారు. మూసీనది గురించి అవగాహన లేక పోవడం వలన కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ మూసీ, ఈసాల కలయికే బాపు గాట్ సంగమం. ఈ రెండు జలాశయాలు కలుషితం కాకుడదని 84 గ్రామాల్లో క్యాచ్ మెంట్ ఏరియాను నిర్ధారిస్తూ 1996లో 111 జీవోను అప్పటి ప్రభుత్వం తీసుకువచ్చింది.. కేటీఆర్ మున్సిపల్ మంత్రిగా ఉన్నప్పుడు ప్రకతి సహజసిద్ధ సంపదను ధ్వంసం చేసి ఇష్టానుసారంగా ధన దాహానికి కక్కుర్తి పడి జోన్లను మార్చి విచ్చల విడిగా అనుమతులు ఇచ్చింది మీరు కాదా కేటీఆర్? అధికారం ఉన్నప్పుడు ఇష్టం రాజ్యాంగ వ్యవహరించి అధికారం కోల్పోయేసరికి అంధకారంలో వ్యవహరిస్తున్నావా? ఘనమైన చరిత్ర కలిగిన మూసీనది దాదాపు 240 కిలోమీటర్లు ప్రవహిస్తుంది కాబట్టి ఇది కలుషితానికి గురికాకుండ పటిష్ట చర్యల్లో భాగంగా నే రేవంత్ రెడ్డి మూసీ ప్రక్షాళనకు చేయాలని కతనిశ్చయంతో ఉన్నారు. కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగా నే మూసీపై విమర్శలు చేస్తున్నారు.. మూసీనది నిర్వాసితులకు మెరుగైన నష్ట పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది.

ఝాన్సీరెడ్డిని పరామర్శించిన మంత్రి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



తొర్రూరు పట్టణ కేంద్రంలో గురువారం కాసంపుల్లయ్య షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఏర్పాటుచేసిన వేదిక ఒక సారిగా కూలడంతో కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హను మాండ్ల ఝాన్సీరెడ్డి కాలు విరగడంతో బలమైన గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులో గల అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీరెడ్డిని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్‌జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆసుపత్రిని సందర్శించి ఝాన్సీరెడ్డిని పరామర్శించారు. ప్రమాద వివరాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డిని పరామర్శించేందుకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యకర్తలు తరలివెళ్లారు. ఝాన్సీ రెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని శ్రీనివాసరెడ్డి ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు.

అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఝాన్సీ రెడ్డిని తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య. కమిషన్ సభ్యులు బండా సుధీర్ రెడ్డి. మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య, పిసిసి రాష్ట్ర కో-ఆర్డినేటర్, కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ మొగుళ్ళ అశోక్ గౌడ్, బొబ్బుల రమణారెడ్డి. రామసహాయం కృష్ణకిషోర్‌రెడ్డి. మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, నాగార్జున రెడ్డి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తిరుపతిరెడ్డి, పాలకుర్తి, తొరూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్య నాయక్, పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ సర్పంచులు వీరమనేని యాకాంత రావు, పోగు శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, గంజి ప్రసాద్ రెడ్డి, దేశగాని నాగ రాజు, మేకల కుమార్, సుంచు సంతోష్‌లతోపాటు నియోజకవర్గంలోని మండలాల కాంగ్రెస్ నాయకులు భారీగా తరలివచ్చి ఝాన్సీ రెడ్డిని పరామర్శించారు.

ఏకశిలలో బతుకమ్మ పండుగ సంబురాలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణ రాష్ట్ర పండుగ, అన్ని సాంప్రదాయ పండుగల్లో అత్యంత ప్రాధాన్య మైన తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో సంబురంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ. హన్మకొండలోని కెయుసి రోడ్ నందు గల ఏకశిల హైస్కూల్‌లో ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి, ముచ్చటగా ముస్తాబై, బతుకమ్మలు పేర్చి, ఆచారాలు, సాంప్రదాయాలు, పద్ధతులు తెలిపేలా బతుకమ్మ పాటలతో, ఆటలతో, కోలాటాలతో సందడి చేసారు. తంగేడు, బంతి, చామంతి, గునుగు, గోరంట వంటి రంగురంగుల పూలు పేర్చి, మధ్యలో పసుపు గౌరమ్మను పెట్టి, నైవేద్యం పెట్టి బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. బంధాలు, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే పండుగ, ఎన్నో ఔషధ గుణాల కలయిక అయిన పూల పండుగ ప్రకతిని పూజించే పండుగని వివరిస్తూ, ఇంత చక్కని అందరూ సమిష్టిగా జరుపుకునే అందమైన, అద్భుతమైన పండుగ ప్రపంచంలోనే బతుకమ్మ పండుగ తెలంగాణకి గర్వకారణమన్నారు. మహిళలందరికి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమం లో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలాజా రెడ్డి, ఉపాధ్యాయినిలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాయపర్తి స్వర్ణభారతి మండల సమైక్యలో అధికారుల విచారణ

నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు : ఏపీడి

వ్యవసాయ పరికరాలను విక్రయించడం అనైతికం



నవతెలంగాణ-రాయపర్తి

మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడానికి ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు రైతులకు అద్దెకు ఇవ్వడానికి ట్రాక్టర్, ఎనిమిది రకాల వ్యవసాయ పరికరాలు ప్రభుత్వం అందించింది. మండల సమైక్య నిర్వాహకులు వాటిని మెయింటెనెన్స్ చేస్తూ స్థానిక రైతులకు అవసరాలకు ఇచ్చి అద్దె తీసుకోవాలి. కానీ స్వర్ణ భారతి మండల సమైక్య నిర్వాహకులు నిబంధనలను తుంగలో తొక్కి కంచె సెను మేసిన చందంగా ట్రాక్టర్ తో పాటు 8 రకాల వ్యవసాయ పరికరాలను మండలంలోని జయరాం తండాకు (ఎస్) చెందిన భూక్య నరేందర్‌కు రూ.13.50 లక్షలకు విక్రయించి లీజుకు ఇచ్చినట్లు అగ్రిమెంట్ రాసుకున్నారు. ఈ విషయంపై స్థానికులు కలెక్టర్, డీఆర్డీఏకు ఫిర్యాదు చేయడంతో గురువారం ఏపీడీ రేణుకాదేవి విచారణ చేపట్టారు. విచారణలో మండల సమాఖ్య సభ్యులు తనకు ట్రాక్టర్, పనిముట్లను విక్రయించినట్లుగా ఒప్పుకున్నట్లు సమాచారం. పూర్తి వివరాలతో నివేదికను జిల్లా గ్రామీణాభివద్ధి అధికారికి అందజేస్తామని రేణుకాదేవి తెలిపారు.

నమ్మించి మోసం చేశారు...

కష్టపడి సంపాదించిన డబ్బులతో ఏదైనా వ్యాపారం చేసుకుందాం అనే సమయంలో స్వర్ణ భారతి మండల సమైక్య నిర్వాహకులు తక్కువ ధరకే ట్రాక్టర్ తో పాటు ఎనిమిది రకాల వ్యవసాయ పరికరాలను ఇస్తామని నమ్మబలికారు అని బాధితుడు భూక్య నరేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. 18 అక్టోబర్ 2023 రోజున అడ్వాన్స్ గా ఒక లక్ష 50 వేలు వచ్చి అగ్రిమెంట్ రాసుకున్నట్లుగాతెలిపారు. కొన్ని రోజుల తర్వాత ప్రభుత్వ వ్యవసాయం పరికరాలను అమ్మినట్లు బయటికి పొక్కడంతో 2024 ఫిబ్రవరి నెలలో పరికరాలను తనకు లీజుకు ఇచ్చినట్లు.. సంవత్సరానికి ఒక లక్ష 80 వేల రూపాయలు ఇచ్చేటట్లు మరో అగ్రిమెంట్ రాశారు అని వివరించాడు. మండల సమైక్య ఏపిఎం, కొందరు సీసీలు తనను నమ్మించి మోసం చేసినట్లు బాధపడ్డారు. ఈ విషయంలో తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు. ఈ విచారణలో డీపీఎంలు సరిత, దయాకర్, ఏపీఎం ధర్మేందర్, ఆడిటర్ సంపత్ పాల్గొన్నారు.

ఆర్షనపెల్లి వెంకటేశ్వరరావు ఆశయాలను కొనసాగిద్దాం : ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట





ఆర్షనపెల్లి వెంకటేశ్వరరావు ఆశయాలను కొనసాగిద్దాం అని నర్సంపేట శాసన సభ్యులు దొంతి మా ధవరెడ్డి అన్నారు.గురువారం మగ్దుంపురం గ్రామంలోని శ్రీరామ ధాన్య విత్తన సంఘంలో అర్షనపెల్లి వెంకటేశ్వరరావు 15 వ వర్ధంతి, శశిరాజగోపాలన్ 13 వ వర్ధంతి సభ ను గోపు జైపాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ ఎ వి ఆర్, శశి రాజగోపాలన్ మన నర్సంపేట ప్రాంత అభివద్ధికి సహకార సంఘము, మహిళా, పురుష పొదుపు సంఘాల స్థాపనకు ఎంతో కషి చేశారన్నారు.చెన్నారావుపేట, అమీనాబాద్ సహకార సంఘాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి రాజపల్లిలో మహిళా ,పురుష పొదుపు సంఘాలను ఏర్పాటు చేశారన్నారు.పేద న్యాయ విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో ఎవిఆర్‌లా లైబ్రరీ ని నిర్మించిన గొప్ప వ్యక్తన్నారు.

ఈ కార్యక్రమం లో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, అర్షనపెల్లి ప్రభాకరరావు, తక్కళ్లపెల్లి రవీందర్ రావు, భారతీయ పొదుపు సమితి అధ్యక్షులు నూనె కుమారస్వామి,కత్తి రాజు,వివిధ సంఘాల అధ్యక్షులు,పాలక వర్గ సభ్యులు, గణకులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

మార్గదర్శకులు అర్శనపెల్లి

అర్శనపెల్లి వెంకటేశ్వరరావు భవిష్యత్ తరాలకు మార్గదర్శి అని చైర్మన్ సత్యనారాయణ రెడ్డి అన్నారు. చెన్నారావుపేట సొసైటీ వ్యవస్థాపకులు దివంగత అర్శనపెల్లి వెంకటేశ్వరరావు 15వ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలోని పాత సొసైటీ నందు ఘనంగా నిర్వహించారు. అర్శనపెల్లి వెంకటేశ్వరరావు విగ్రహానికి చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు జంగిలి రాజు, మజ్జిగ రాంబాబు, మహమ్మద్ బషీర్, బానోతు పూల్ శంకర్, ఇస్లావత్ గోపి, ఎడ్ల నారాయణరెడ్డి, జున్నుతుల మహేందర్ రెడ్డి, నాయకులు గుజ్జుల బాబురావు, పున్నం నరసయ్య, చిట్టె రవి, కేతిడి జైపాల్ రెడ్డి, బాణాపురం రవీందర్, కూతురు దామోదర్ రెడ్డి, సొసైటీ సీఈఓ చిట్టె రవి, సిబ్బంది సాదు కట్టారెడ్డి, మహమ్మద్ సలీం, కొలగాని రాఘవులు, మంచాల శ్రీనివాస్, గొట్టె ప్రవీణ్ కుమార్, మాసాడి రమేష్, జాటోత్ రాజ్ కుమార్, జంగిలి ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధనపై దృష్టి సారించాలి : డీఐఈ

భద్రకాలి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట



విద్యార్థులు లక్ష్యాలను సాధించడంపై దష్టి సారించాలని వరంగల్ జిల్లా ఇంటర్మీడియేట్ విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ అన్నారు. గురువారం పట్టణంలోని భద్రకాళి ఒకేషనల్ జూనియర్ కళాశాలలను సందర్శించి రికార్డులు, తరగతుల నిర్వహణ, విద్యార్థులకందాల్సిన సౌకర్యాలపై పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకలల్లో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి లక్ష్యాలను నిర్దేశించుకొని అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు . మహనీయుల జీవిత చరిత్రల అధ్యయనం చేయడం ద్వారా సన్మార్గానికి దారి చూపుతుందని సూచించారు. కళాశాలల్లో విద్యార్థులకు ఆన్ లైన్ అడ్మిషన్ లో ఉత్పన్నం అవుతున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని,క్రమం తప్పకుండా విద్యార్థులు తరగతులకు హాజరు అయ్యేలా యాజమాన్యం, అధ్యాపకులు దష్టి సారించాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అధ్యాపకులు బోధనా రీతులను మెరుగు పర్చుకోవాలని, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్స్ కు గాను సిద్ధపరచాలన్నారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన ప్రయోగశాలలు, గ్రంథాలయం తదితర మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ దిలీప్ , ప్రముఖ వ్యాపారి బొద్దిరెడ్డి నర్సింహ రెడ్డి, కళాశాల చైర్మన్ గాదె సింధు రమేష్, మదర్స్ ల్యాండ్ హై స్కూల్ చైర్మన్ పాశికంటి రమేష్, సీనియర్ జర్నలిస్ట్ జినుకల రజనీ కుమార్, లీడ్ గ్రంథాలయ సంస్థ నిర్వాహకులు కాసుల రవి కుమార్, ప్రిన్సిపాల్ మనోహర్, సిబ్బంది రాజశేఖర్, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-సంగెం



తీగరాజుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఏకరూప దుస్తులను గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఘనంగా సన్మానించి, హెల్త్ ఇన్సూరెన్స్ కాపీలను పంపిణీ చేశారు. తీగరాజుపల్లి రైతు వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐదుగురు లబ్ధిదారులకు ఎస్టీ కార్పొరేషన్ నుండి విడుదలైన చెక్కులను పంపిణీ చేశారు.ఉజ్వల మారి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోస్టర్ ని ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా రియాజ్ ఆవిష్కరించారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశం

నవతెలంగాణ-గీసుగొండ

వరంగల్ మహానగర పరిధిలోని 16 వ డివిజన్ లో గల ఎస్ ఎస్ డిగ్రీ కళాశాలలో అక్టోబర్ 5 న శ్రీరాం ఇన్సూరెన్స్,శ్రీ మారుతీ సంఘం ఇండస్ట్రీ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కలవని,10వ తరగతి నుండి డిగ్రీ వరకు చదువుకున్న వారికి ఫీల్డ్ ఆఫీసర్ ల కొలువులు వున్నాయని ఆసక్తి గల నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎస్ ఎస్ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-చెన్నారావుపేట



పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చెన్నారావుపేటలో గురువారం వెలుగులోకి వచ్చింది. గ్రామస్తుల కథనం ప్రకారం చింతకాయల చంద్రమౌళి (55) గ్రామ శి వారులోని తన వ్యవసాయ భూమి వద్ద ఆదివారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు. వెంటనే చుట్టు పక్కల ఉన్న రైతులు గమ నించి చికిత్సనిమిత్తం నర్సంపేటఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడినుండి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. మృతుడికి భార్య వినోద, కుమారు డు దిలీప్, కూతురు శిరీషలు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం చౌళ్ళపల్లిలో పిడుగు పడి ఇద్దరు మహిళ రైతులు కుటుంబాలకు ప్రభుత్వం రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాచెల్లిస్తూ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికల కిషన్ రావు, ఆరే యువసేన వరంగల్ జిల్లా అధ్యక్షులు కుసుంబ రఘుపతి తదితరులు అంత్రక్రియలో పాల్గొని మృతుల కుటుంబాలను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో అధర్‌సాని రాజ్ కుమార్, సోలంకి రవి, మోరే రాజు, మోరే రాజేశ్వరరావు, మరిగిద్ద రాజేశ్వరరావు, ఇంకా తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌పీఐ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం హన్మకొండలోని అంబేద్కర్ కూడలిలో ఆర్ పి ఐ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆతవాలా ఆవిర్భావ సందర్భంగా వేడుకలు నిర్వహిస్తున్నామని బడుగు బలహీనవర్గాల కోసం అహర్నిశలు కషి చేసిన పార్టీ రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగమల స్నేహలత, ఎర్ర చంద్రమౌళి, రఘు తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవ పనులను పర్యవేక్షించిన అధికారులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఉర్సు కరీమాబాద్ దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రంగలీల మైదానంలో జరుగుతున్న బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లను గురువారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పర్యవేక్షించారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ మహేందర్ మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు దసరా ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు లైటింగ్, మైక్, గుట్టపై లైటింగ్ ఏర్పాట్లతో పాటు బతుకమ్మ విగ్రహానికి కలర్, గ్రౌండ్ లో ప్యాచ్ వర్క్, కలర్‌పెయింట్, తదితర పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు నాగపురి సంజయ్ బాబు ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్ కోశాధికారి మండ వెంకన్న గౌడ్, శివమూర్తి ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్ ప్రతినిధులు రాంప్రసాద్, రంజిత్ గౌడ్, వెంకటేశ్వర్లు, వాసు,అజయ్, అఖిల్,అశోక్,మహేష్,శ్రీను,వేణు, తదితరులు పాల్గొన్నారు.





దసరాకు ఊరు వెళ్తున్నారా... జాగ్రత్త...

సమీప టానా లో సమాచారం ఇవ్వండి

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

దసరా పండగ సెలవులకు ఊరు వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలి. లేదంటే ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలి అని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఒక ప్రకటనలో తెలిపారు. సెలవుల్లో బయటకు వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సార్ ఏర్పాటు చేసుకోవడం మంచిది అన్నారు మీ ఇంటికి సెంట్రల్ లాక్ సిస్టమ్ ఉన్న తాళాలు అమర్చుకోవడం ఉత్తమం అన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, లేదంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కు చేసుకోవాలని, అవసరమైతే తాళాలు వేసుకోవాలని అన్నారు. నమ్మకమైన వాచ్మెన్లను మాత్రమే సెక్యూరిటీ గార్డులుగా నియమించుకోవాలని, ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్‌లో పర్యవేక్షించాలని అన్నారు. ఇంట్లో లేనప్పుడు ఇంటి ముందు చెత్తా చెదారం, వార్తా పత్రికలు, పాలప్యాకెట్లు లేకుండా చూసుకోవాలని అన్నారు. అవి ఉంటే ఇంట్లో లేరనే సమాచారం దొంగలకు తెలిసి దోపిడీకి పాల్పడే అవకాశం ఉంటుందన్నారు. ఇంటి చుట్టుపక్కల నమ్మకమైన వారిని సమాచారం ఇచ్చి గమనిస్తూ ఉండమని చెప్పాలన్నారు. ఇంటి లోపల సీసీ కెమెరాలు అమర్చుకుని డీవీఆర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టుకోవాలని, తదితర జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సోషల్ మీడియాలో మీరు బయటికి వెళ్లే విషయాన్ని ఇతరులకు షేర్ చేయొద్దని అన్నారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలు నిర్వహించుకోవాలని చెప్పారు.

పీఆర్టీయూ జిల్లా కమిటీలో మండలం నుండి ప్రాతినిధ్యం

నవతెలంగాణ-గూడూరు

పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా కమిటీలో గూడూరు మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ పదవులను అప్పగించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నుకోబడిన కమిటీలో గూడూరు మండలం నుండి జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఊక లక్ష్మయ్య, షహీద్ అలీ, బాలమురళిధర్, వాంకుడోత్ రాముడు, జిల్లా ఉపాధ్యక్షులు గా లక్ష్మి నారాయణ, హిమావతి, జిల్లా కార్యదర్శులుగా పొనుక విజయ్ కుమార్, తొగరు కమలాకర్‌రెడ్డి, దిడ్డి అనిల్‌కుమార్, నన్నపు శ్రీధర్, జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షులు రేణుక, పి సునితను ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు సంకా బద్రి నారాయణ, ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి తెలిపారు. పాఠశాల విద్య బలోపేతం చేయడంతోపాటు ఉపాధ్యాయుల సమస్యలను సాధించడంలో పీఆర్టీయూ ముందుంటుందని పేర్కొన్నారు. గూడూరు మండల శాఖ నుండి ఎక్కువ మందిని జిల్లా శాఖలోకి ప్రాతినిధ్యం కల్పించడం పట్ల గూడూరు మండల అధ్యక్షులు సొనబోయిన రవిచంద్ర, ప్రధాన కార్యదర్శి మండల వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.

పీఆర్టీయూ జిల్లా కమిటీలో ఆరుగురికి చోటు

నవతెలంగాణ-పెద్దవంగర

పీఆర్టీయూ మహబూబాబాద్ జిల్లా కమిటీలో మండలం నుండి ఆరుగురికి చోటు కల్పించారు. గురువారం జిల్లా కేంద్రంలో పీఆర్టీయు జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా ఎండీ యాకుబ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షులుగా కొక్కుల శ్రీధర్, వేణు మాధవ్, నరేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు రమేష్, శ్రీను ఎన్నికైనట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి వెలిదే సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీలోకి ఎన్నికైన ఉపాధ్యాయులను మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటుగా, మండల నాయకులు విద్యా సాగర్, రజిత, బాలరాజు, ఉమాదేవి, కళాధర్, శేషావల్లి, లీల శోభారాణి, క్షీరసాగర్ రవికుమార్, రామ్మోహన్, రవి తదితరులు అభినందించారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాళ్లు స్నేహ, సరితా ఆధ్వర్యంలో విద్యార్థుల చేత బతుకమ్మ నేర్పించి దానిని కళాశాల ఆవరణంలో పెట్టి దాని చుట్టూ చప్పట్లు కొట్టు తిరుగుతూ పాటలు పాడుకుంటూ బతుకమ్మ ఆడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజు, ఎన్ఎస్ఎస్ పి.ఓ కే. సంతోష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో చేరికలు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు సమక్షంలో మాటేడు గ్రామానికి చెందిన 12 కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ నిరంతరం పేదల పక్షాన పోరాడుతున్న సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ చేరడం ద్వారా ప్రజా పోరాటాలను బలపరచడమే అని అన్నారు. నీళు నిధులు నియామకాల పేరుతో సాధించుకున్న పది సంవత్సరాలు తెలంగాణలో రాష్ట్రంలో ఇంకా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని అన్నారు. నేడు చదువుకున్న వారికి ఉద్యోగాలు లేక ఆకలితో అలమటిస్తున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, వైద్యం ,ఉపాధి, అవకాశాల కల్పనలో ప్రజల్ని ఆదుకోవాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు. వారికి ప్రత్యేక గుర్తింపు నివ్వాలని కోరారు. ఉద్యమ కాలంలో జైలు జీవితం కేసులు నిర్బంధాలు అనుభవించిన ఉద్యమకారుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ఇప్పుడున్న ప్రభుత్వం హామీలు ఇచ్చినప్పటికీ అమలుకు పూనుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా తెలంగాణ ఉద్యమకారుల పట్ల ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీలో చేరిన వారిలో లింగాల లింగాచారి, శివరాత్రి యాకయ్య, గిరిశెట్టి వెంకన్న, వల్లపు శ్రీకాంత్, సూర సోమయ్య, మహంకాళి అనీల్, మహంకాళి అజయ్, వల్లపు వెంకన్న, వల్లపు చిన్న సాయిలు, సంపత్, పెద్ద సాయిలు తదితరులు ఉన్నారు.

ఇద్దరు పిల్లల నిబంధన తొలగించడం అభినందనీయం : మాజీ సర్పంచ్ సురేష్

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తేసి గ్రామ పంచాయతీ,మండల,జిల్లా పరిషత్ లాంటి స్థానిక సంస్థలకు జరిగే ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థికి ముగ్గురు పిల్లలు ఉంటే అనర్హులు అవుతారనే నిబంధన ఉండగా.. ఆ నిబంధనను తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగించడం అభినందనీయమని అమర్ సింగ్ తండా తాజా మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ముగ్గురు బిడ్డలు ఉంటే అనర్హులుగా ఉన్న నిబంధనను ఎత్తివేస్తున్నట్టు ఇటీవల సమావేశమైన తెలంగాణ మంత్రివర్గం ఈ నిర్ణయం హర్షనీయమన్నారు. క్యాబినెట్ నిర్ణయాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వీడియోను రిలీజ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. గతంలో పంచాయతీ ఎన్నికలకు పోటీ చేసే అభ్యర్థికి గరిష్ఠంగా ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలని, అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు అనర్హులు అవుతారని తీసుకువచ్చిన చట్టం 1994 మే 30వ తేదీ నుంచి అమల్లోకి వచ్చిందని అన్నారు. ఆ తేదీకి ముందు ఎంత మంది పిల్లలు ఉన్నా ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులు అవుతారని, అయితే ఈ చట్టం అమల్లోకి వచ్చిన ఒక సంవత్సరంలోగా అంటే 1995 మే 29వ తేదీలోగా మూడో బిడ్డ పుట్టినా అనర్హులు కాకుండా మినహాయింపును ఇచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

వెరిఫికేషన్ కేంద్రాన్ని జాయింట్ డైరెక్టర్ రాజీవ్ పరిశీలన

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భూపాలపల్లి జిల్లాలో డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కేంద్రంను గురువారం సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు జాయింట్ డైరెక్టర్, రాష్ట్ర పరిశీలకు రాజీవ్ వెరిఫికేషన్ చేస్తున్న విధానాన్ని పరిశీలించి పలు సలహాలు సూచనలు వెరిఫికేషన్ టీం అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, కోఆర్డినేటర్స్ రాజగోపాల్, లక్ష్మణ్, డిసిఇబీ అసిస్టెంట్ సెక్రటరీ శనిగరపు భద్రయ్య, కుసుమ కృష్ణమోహన్, సీనియర్ అసిస్టెంట్స్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పూల ధర పూసింది



నవతెలంగాణ-మల్హర్‌రావు

ధరలకు రెక్కలొచ్చాయి. ఏటా వీటి పూధరలు పెరుగుతూనే ఉన్నాయి. సామాన్యులు కొనలేనంతగా ఉంటున్నాయి. పండగల వేళ కాకుండా మామూలు రోజుల్లోనూ తగ్గడం లేదు.మండలంలో పూల సాగు లేదు. ఒకవేళ చేపట్టినా బంతి రకాల పైనే దష్టిసారిస్తారు. చామంతి, గులాబీ, సీతజడ, తదితర రకాల పూలను ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేయటం లేదు. దీంతో ధరలపై ప్రభావం పడుతోంది.

మార్కెట్ లో వ్యాపారులు చామంతి, గులాబీ, తెల్లచామంతి, బంతి, సీతజడ తదితర రకాల పూలు విక్రయిస్తుంటారు. చామంతి గతేడాది కిలో రూ.250 ఉండగా ప్రస్తుతం రూ.350 పలుకుతోంది.గులాబీ పూలు గతేడాది రూ.200 ఉక్కడగా ప్రస్తుతం రూ.400 పలుకుతోంది.తెల్ల చామంతి గతేడాది రూ.150 ఉండగా ప్రస్తుతం రూ.300, బంతి పూలు రూ.50 ఉండగా ప్రస్తుతం రూ.120 పలుకుతోంది. ఇలా ధరలు రెట్టింపు ఉండడంతో కొనుగోలు దారులు కాస్తా అచూతూచి కొనాల్సిన దుస్థితి నెలకొంది. పూలు రెట్టింపుతోపాటు మరి కొన్ని పూలు రెండింతలు ధరలు పెంచారు. ప్రస్తుతం పండగ సీజన్ కావడంతో సామాన్యులు కొనుగోలు చేయాలంటే ఇబ్బందులు పడుతున్నారు. గతంలో రెండుమూడు కిలోలు ఖరీదు చేసినవారు నేడు కిలోకే పరిమితమయ్యారు. ఒక్క పూలకే ప్రతి ఒక్కరూ రూ.1500 నుంచి రూ.2 వేల వరకు ఖర్చు చేస్తున్నారు.

ఎక్కడి నుంచి వస్తున్నాయంటే....

స్థానికంగా పూల సాగు తక్కువగా ఉండటంతోపాటు వ్యాపారులు మహా రాష్ట్ర, బెంగళూరు, హైదరాబాద్ ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రవాణా ఖర్చులు కూడా గతంలో టన్ను రూ.10,000 ఉండగా నేడు రూ.16,000 వరకు పెరిగింది. ఒక్క టన్నుకే రూ.6 వేలు పెరగటంతో లాభాలు అంతంతగానే ఉంటున్నాయని పలువురు వ్యాపారులు వాపోతున్నారు.



గతంలో బాగా లాభాలు : పూలక్క వ్యాపారి

గతంలో ధరలు తక్కువగా ఉండటంతో లాభాలు బాగున్నాయి. ప్రస్తుతం ధరలు పెరిగినా రవాణా, కూలీల లాభాలు ఉండటం లేదు. ముగ్గురు పని వాళ్ల అవసరం. వారికి ఒక్కొక్కరికి నెలకు రూ.20 వేతనం ఇవ్వాల్సి వస్తోంది. అన్ని పోను నెలకు రూ. 30 వేల ఆదాయం వస్తుంది. గతేడాది రూ.50 నుంచి 60 వేల వరకు ప్రతి నెలా లాభాలుండేవి.

అనాధ పిల్లలకు ఇల్లు కట్టిస్తున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్

నవతెలంగాణ-మహదేవపూర్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం పాసిగడ్డ తండ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన భూక్య వసంత భర్త భూక్య సురేష్ గత 5 సంవత్సరాల క్రితం ఇద్దరూ అనారోగ్యంతో మృతిచెందారు. వారి నలుగురు పిల్లలు అనాధలు అయ్యారు. వారి పాత ఇల్లు కూడా భారీ వర్షాలకు కూలిపోయింది. దీంతో వారి పరిస్థితి గూడు చెదిరిన పక్షుల్లాగా అయింది. వారి పరిస్థితిని చూసి చలించిపోయిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌం డేషన్ చైర్మెన్ అయిలి మారుతి గురువారం సొంత ఖర్చులతో ఆ అనాధ పిల్లలకు ఇల్లు కట్టిస్తున్నారు. దీంతో స్థానికులు మారుతిని అభినందించారు.



దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలోనీ తస్సర్ కాలనీలో గర్భగౌరీ సంస్థాన్ సేవా సమితి, ఆలయ పురోహితులు బ్రహ్మశ్రీ మాడుగుల చంద్రశేఖర శర్మ అధ్వర్యంలో గురువారం దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో అమ్మవారి విగ్రహానికి జరిగిన పూజల్లో విగ్రహ దాత పెండ్యాల నరసింహస్వామి పాల్గొన్నారు. అమ్మ వారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయ ప్రాంగణంలోని మండపంలో ప్రతిష్ఠించారు. పురోహితులు మాడుగుల చెంద్రశేఖర శర్మ ప్రత్యేక పూజలు చేశారు. శిధిలావస్థలో ఉండి పునర్నిర్మాణానికి నోచుకోకుండా ఉన్న గర్భగౌరీ ఆలయ జీర్ణోద్ధరణకు సంకల్పించి, మూడు సంవత్సరాలుగా దసరా శరన్నవరాత్రులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గర్భగౌరీ సంస్థాన్ సేవా సమితి సభ్యులు, మోతం వెంకటేశ్వర్లు, మెరుగు నరసింహస్వామి, కారెంగుల బాపురావు, మెరుగు లక్ష్మణ్, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో గురువారం ప్రధాన అర్చకులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చక స్వాములు శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు గణపతి పూజతో ప్రారంభించారు. ప్రత్యేక పూజలు, చండీ హెూమాలు చేశారు. ఈ కార్యక్ర మంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, మాజీ ధర్మకర్త అశోక్, మాజీ సర్పంచ్ మాధవి, కాంగ్రెస్ నాయకులు కె లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

'అందరూ పాల్గొనాలి'

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండల కేంద్రంలో గురువారం నుండి తొమ్మిది రోజులు అమ్మవారి నవరాత్రులు జరుగుతున్నాయి. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాదం ఉంటుందని, అందరూ పాల్గొనాలని ప్రజాసేవ కుడు గుడాల శ్రీనివాస్ గురువారం కోరారు.

మాపై చిన్నచూపు ఎందుకు ?

ఆలయ అధికారులు సమాధానం చెప్పాలి

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి అనుబంధ శ్రీ శుభనందా దేవి సరస్వతి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా ఆలయ అధికారులు అర్చకులచే నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా భక్తులకు,గ్రామస్తులకు తెలియ పరచడంలో ఆలయ అధికారులు విఫలం అయ్యారని గ్రామస్తులు మండి పడుతున్నారు. పత్రికలు, మీడియా ఉండగా కనీసం భక్తుల మనోభావాలు దెబ్బ తీయకుండా మీడియా ద్వారా పత్రికల ద్వారా ప్రజలకు సమాచారం చెరవేయకుండ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలువురికి ఆలోచింప చేస్తుంది. దేవస్థానం తరపున ఆహ్వాన పత్రికలు ముద్రించి సందర్శకులు పెరిగేలా ప్రచార కార్యక్రమాలు చేస్తారు. కానీ కాళేశ్వరం ఆలయ అధికారులు కొంత మందికే సమాచారం అందించి మిగతా వారికి ఎలాంటి సమాచారం లేకుండా ఉత్సవాలు జరపడంలో ఆంతర్యం ఏమిటో ఆలయ అధికారులు చెప్పాలని గ్రామస్తులు అంటున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికలు కొంత మందికే ఇవ్వాలి అనేది దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ విధి విధానాలు ఏమన్నా ఉంటే పత్రిక, మీడియా ముఖంగా తెలియచేయాలని కోరుతున్నారు. ఎలాంటి సమాచారం లేకుండా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం వల్ల సందర్శకులు తగ్గే అవకాశం ఉంది. అలాగే ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఆలయ అధికారులు వ్యవహరిస్తుండడం సరికాదని పలువురు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు గతంలో మాదిరిగా అం దరికీ ఆహ్వానం పం పించాలని గ్రామస్తులు, సందర్శకులు మీడియా మిత్రులు తదితరులు కోరుతున్నారు.



నాటుడెందుకు..

నరుకుడెందుకు ?

విద్యుత్ తీగలకు అడ్డం వస్తున్నాయని చెట్ల నరికివేత

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఒకవైపు వన మహెూత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్విరామంగా కొనసాగిస్తూ ఉంటే మరో పక్క పదేళ్ల కింద నాటిన మొక్కలు పెరిగి పెద్దవి అయ్యాక విద్యుత్ తీగెలకు ఆటంకం అని నరికివేసిన విచిత్ర పరిస్థితి మండలంలో చోటు చేసుకుంది. మండల కేంద్రమైన తాడిచెర్ల, చిన్నతూండ్ల, రుద్రారం, మల్లారం, కొయ్యూర్ ప్రధాన రహదారిలో హరితహారం మొదటి విడతలో భారీ సంఖ్యలో మొక్కలను నాటారు. వాటిని అప్పటి ప్రభుత్వం నేతత్వంలో మొక్కలను కంటికి రెప్పలా కాపాడుతూ వచ్చారు. రహదారులకు ఇరువైపులా నాటిన మొక్కలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెల కొంది. నీడను ఇస్తూ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తున్న చెట్లు విద్యుత్ లైన్స్కు అడ్డంగా వస్తున్నాయనే కారణంతో విద్యుత్ సిబ్బంది నరికివేయించారు. నరికేసిన చెట్ల దుంగలుగా విక్రయించిన పరిస్థితి.చెట్లను గ్రామ పంచాయతీ ఉద్యోగులు కాపాడుతూ ఉంటే విద్యుత్ ఉద్యోగులు లైన్స్కు ఆటంకం అని నరికివేయించడంతో నీడ కరువైంది. రోడ్లకు ఇరువై పులా మొక్కలు నాటే సమయంలోనే విద్యుత్, పంచాయతీరాజ్ శాఖలు సమన్వయం చేసుకుని ఉంటే ఇలా చెట్లను నరికివేసే పరిస్థితి ఏర్పడదని పలువురు సూచిస్తున్నారు. విద్యుత్ లైన్ వేసే మార్గాన్ని అధికారులు ముందుగానే గుర్తించి ఆ లైన్స్కు దూరంగా మొక్కలను నాటించే చర్యలు చేపట్టాలని పర్యావరణ ప్రేమికులు విన్నవిస్తున్నారు. ఎలాంటి పరిస్థితిలోనైనా మొక్కలను సంరక్షించుకోవడమే తప్ప నరికివేయడం సరైన పద్ధతి కాదనే అభి ప్రాయం వ్యక్తమవుతోంది. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం చేసుకుని వనమహెూ త్సవంలో నాటే మొక్కల సంరక్షణపై దష్టి సారిం చాలని పలువురు కోరుతున్నారు.

రాపల్లికోటలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని రాపల్లికోట గ్రామంలో గురువారం మహదేవపూర్ ఎస్సై కె పవన్‌కుమార్, కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. వారి ఇళ్లల్లో గల వాహనాలను తనిఖీ చేసి వాటి పత్రాలను పరిశీలించారు. నెంబరు ప్లేట్లు లేని వాహనాలను సీజ్ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద గ్రామస్తులతో సమావేశమయ్యారు. ఎస్ఐ పవన్‌కుమార్ మాట్లాడుతూ... గ్రామంలో ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలకు, పనులకు చోటు ఇవ్వద్దని, నిషేధిత గుడుంబా ఎవరు అమ్మొద్దని, అసాంఘిక కార్యక్రమాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎవరైనా అనుమానాస్ప ద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అలాగే యువత బాగా చదువుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని ఆశించారు. గ్రామంలో ఎటువంటి సమస్యలు ఉన్న పోలీసులకు తెలపాలని సూచించారు, సైబర్ నేర్లపై అవగాహన కల్పించారు సిసి కెమెరాలు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ కానిస్టేబుల్ కిషన్, తిరుపతి, అనంత్, చంద్రమోహన్, , భూపాలపల్లి జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులు(10) మరియు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీసు దళం(10) పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి ఆదాయం చేకూర్చాలి

ఎమ్మార్పీఎస్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు కాసిం పల్లి వారాంతపు సంత ను బహిరంగ వేలం వేసి మున్సిపాలిటీకి ఆదాయం పెంచాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజయ్య మాట్లాడారు... కొందరు రాజకీయ నాయకులు వారి స్వలాభం కోసం బహిరంగ వేలం వెయ్యకుండా అడ్డుకొని మునిసిపాలిటీ ఆదాయానికి గండి కొడుతున్నారని. స్థానిక ఎమ్మెల్యే కలెక్టర్ తక్షణమే స్పందించి వారాంతపు సంత ను బహిరంగ వేలం వేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చల చిరంజీవి, ఉపాధ్యక్షుడు పెండేలా దేవరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల మహేష్, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చిలపాక హరీష్, తనుగుల సాంబయ్య ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

గౌడ సంఘం గణపురం అధ్యక్షుడిగా మాదాసు రవిగౌడ్

నవతెలంగాణ-గణపురం



గణపురం గౌడ సంఘం అధ్యక్షునిగా మాదాసు రవి గౌడ్‌ను ఎన్నుకు న్నారు. గురువారం కేంద్రంలో గౌడ సంఘం సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో నూతన కమిటీని లాటరీ ద్వారా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడు మం డల రవికుమార్, కార్యవర్గ సభ్యులు పల్లె రమేష్, పల్లె సదయ్య పోశాల రాజయ్య, రావుల అశోక్, అరెల్లి కుమార్‌గౌడ్, మొగిలిపాక శ్రీనివాసు, మాదాసు అర్జున్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. పది సంవత్సరాలుగా ప్రభుత్వం ఎన్ని కలు నిర్వహించకపోవడంతో ప్రతి సంవత్సరం సంఘ సభ్యులు లాటరీ ద్వారా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం పరిపాటిగా మారింది.



అవగాహన కార్యక్రమం విజయవంతం చేయాలి

డిప్యూటీ డీఎంహెచ్ఓ రవి రాథోడ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గుండె సంబంధం సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ రవి రాథోడ్ అన్నారు. గురువారం జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయంలో డీఎంహెచ్ఓ మధుసూదన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ముందుగా వరల్డ్ హార్ట్ డే వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవి రాథోడ్ మాట్లాడుతూ... గుండెపోటుతో మరణిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించేందుకు మండలాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



రాశి సీడ్స్ వారి క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోరైతు బిల్లిపెల్లి ప్రతాపరెడ్డి పత్తి చేనులో గురువారం రాశి సీడ్ వారు క్షేత ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా టెరిటరీ మేనేజర్ పి రాజిరెడ్డి మాట్లాడుతూ రాశి స్విఫ్ట్ హైబ్రిడ్ పత్తి తొందరగా కాపుకు వచ్చే రకమని, రెండో పంట వేసుకునే రైతులకు అనుకూలమని అన్నారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకొని రైతులకు అత్యధిక దిగుబడినిస్తుందన్నారు. రాశి సీడ్స్ పీఓ సంతోష్, ప్రతాప్ రెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల రైతులు 150 మంది పత్తి రైతులు, డీలర్లు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా

నవతెలంగాణ-గార్ల

జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ ఆధ్వర్యంలో పోలీసుశాఖ అధ్వర్యంలో ఈ నెల 8న నిర్వహించే మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై జీనత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 40కి పైగా కంపెనీలలో 2000కు పైగా ఉద్యోగాలు కల్పిస్తారని విద్యార్హతలు, నైపుణ్యం ఆధారంగా ప్రతిభకు తగిన వేతనం ఇస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి, ఇంటర్, డిప్లొమా, ఐటిఐ, డిగ్రీ, ఎంబిఏ, ఎంసీఏ, బిటెక్, ఫార్మసీ విద్యార్హత కలిగిన ఆసక్తిగల నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గార్ల-బయ్యారం పోలీస్ స్టేషన్‌లలో పేర్లు నమోదు చేసుకోవాలని, వారికి ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని చెప్పారు.

కేసముద్రం రూరల్ : ఈ నెల 8న కేసముద్రం మండల కేంద్రంలో ఏబి ఫంక్షన్ హాల్‌లో పోలిస్ శాఖ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు. త్రెడ్జ్ ఐటీ గ్రూమింగ్ ఎక్సలెన్స్ కంపెనీ సౌజన్యంతో మెగా జాబ్ మేళా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. సుమారు 40కి పైగా కంపెనీలకు చెందిన హెచ్ఆర్‌లు పాల్గొంటారని, రెండు వేలకు పైగా ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యువత ముందస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. బయోడేటా ఫామ్‌తో పాటు విద్యా అర్హతలకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని ఎస్సై తెలిపారు.